# రైతు పండగకు తరలి రావాలి : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి




**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రైతులకు అభివృద్ధి పథకాలు అందిస్తూ రైతును రాజును చేసేందుకు కృషి చేస్తుందని స్థానిక శాసన సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి అన్నారు. నవంబర్ 28 నుండి 30 వరకు మహబూబ్ నగర్ జిల్లాలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి రైతు పండగ ఏర్పాట్లను బుధవారం సాయంత్రం జిల్లా కలక్టర్ విజయేంద్ర బోయి, అధికారులతో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మీడియాతో మాట్లాడుతూ రైతును రాజు చేయాలనే లక్ష్యంతో దేశంలో ఎక్కడ లేని విధంగా ఒకేసారి రూ. 2 లక్షల వరకు రుణమాఫీ చేసినదని, సన్న రకం వరి ధాన్యానికి మద్దతు ధరకు కొనుగోలు చేయడంతో పాటు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అందుకే రాష్ట్రంలో రైతులు పండగ

మిగతా 2లో


మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

గురువారం 28 నవంబరు 2024




# విద్యుత్ శాఖలో వసూల్ రాజాలు..?

- మామూళ్లకోసం జలగల్లా మారుతున్న అధికారులు
- అడిగింది ఇస్తేనే.. ఫైల్ ముందుకు
- మితిమీరుతున్న అవినీతి



విద్యుత్ శాఖలో ప్రతినెలా లక్షల్లో జీతాలు తీసుకుంటున్నా.. లంచాలు లేకుండా కొంతమంది అధికారులు ఏ పనీ చేయడం లేదు. జోగులాంబ గద్వాల జిల్లాలో అధికారుల అవినీతి మితిమీరిన స్థాయికి చేరింది.. విద్యుత్ శాఖ అధికారులు మముళ్లకోసం జలగల్లా మారుతున్నారు. ప్రతి పనికి ఒక రేటు ఫిక్స్ చేసి వినియోగదారుల నుండి డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. అపార్ట్మెంట్ విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలంటే ఒక రేట్, త్రీ ఫేజ్ కనెక్షన్ తీసుకునేందుకు మరో రేట్, మీటర్ చేంజ్ చేసుకోవాలన్నా ఇంకో రేట్.. ఇలా ఒక్కో పనికి ఒక్కో రేట్ ఫిక్స్చేసి అక్రమాలకు పాల్పడుతున్నారు. జిల్లాలోని విద్యుత్ శాఖలో అక్రమాలకు పాల్పడుతున్న వారి సంఖ్య క్రమంగా పెరుగుతున్నా ఉన్నతాధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తు న్నారనే విమర్శలు వస్తున్నాయి.

– *గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్*



**– ఏ చిన్న సమస్య వచ్చినా..**

గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ పరంగా ఏ చిన్న సమస్య వచ్చినా.. ప్రజలను డబ్బులు డిమాండ్ చేస్తుం టారు. వ్యవసాయ పొలాల వద్ద మీటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు చెడిపోయినప్పుడు అయితే వేలల్లో డిమాండ్ చేసి రైతుల నుంచి లంచం తీసుకుంటారు. విషయం ఉన్నతాధికారుల దృష్టికి వచ్చినా.. చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

***– పై అధికారులకు వాటా?***

తాము తీసుకున్న సొమ్ములో తమ పై అధికారులకు సైతం వాటా ఇవ్వాల్సి ఉంటుందని క్షేత్ర స్థాయిలో కొంత మంది లైమెన్లు బాహాటంగా డబ్బులు అడుగుతున్నారు. అవినీతిని అరికట్టేందుకు అధికారులకు ఒక్క రూపాయి చెల్లించకుండా.. డిడిల రూపంలో, లేదా ఆన్లైన్ లో నేరుగా సంస్థకు చెల్లించి సర్వీస్ పోయిందాల్సి ఉంటుంది. డిడి చెల్లించిన వారికి సైతం కేతగిరీల వారిగా రూ.3 వేల నుండి 10 వేల వరకు లంచం డిమాండ్ చేస్తున్నారు. పేర్లు మార్పు, అడ్రస్ మార్పు వంటి ఇతర సేవలకు ప్రత్యేకమైన రేట్ కేటాయించి డబ్బులు ఇచ్చిన వారికే పని జరుగుతుంది అని చెబుతున్నారు.

***– అడిగినంత ఇస్తే ఒకలా.. లేదంటే మరోలా..***

విద్యుత్ శాఖ కొత్తలైన్, కనెక్షన్లు, ట్రాన్స్ ఫార్మర్లు వేయాలన్నా ప్రతి పనికి ముందుగా అధికారులు ఎస్టిమేషన్లు వేయాలి. ఈ ఎస్టిమేషన్ల ఆధారంగా వినియోగదారులు విద్యుత్ సంస్థకు డిడి రూపంలో లేదా ఆన్ లైన్ లో డబ్బులు చెల్లించి పనులు చేయించుకోవాల్సి ఉంటుంది. ఎస్టిమేషన్లు వేసేటప్పుడే కొంత మంది అధికారులు అక్రమాలకు తెరలేపుతున్నారు. ఎస్టిమేషన్లు వేసే ముందు అడిగినంత చెల్లిస్తే ఒకలా, డబ్బులివ్వకపోతే మరోలా రూపొందిస్తూ సంస్థ ఆదాయానికి గండికొడుతున్నారు. అవినీతిని అరికట్టేందుకు విద్యుత్ శాఖ ఎన్ని ప్రయత్నాలు చేసినా.. అనిషా అధికారులు దాడులు చేసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుంటున్నా.. విద్యుత్ శాఖ అధికారుల తీరు మారడం లేదు.

***– ఎంతో కొంత ఇస్తేనే పనులు***

భవనాలు, అపార్ట్మెంట్లకు 4 మీటర్లు దాటితే ప్యానల్ బోర్డు తప్పక ఏర్పాటు చేసుకోవాలి. ప్యానల్ బోర్డుకు రూ.25 వేల నుంచి 30 వేల

మిగతా 2లో

## కలుషిత ఆహార ఘటనపై సమగ్ర విచారణ చేస్తున్నాం

- ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు కమిటీలు వేస్తాం
- ఇకపై పాఠశాలలో ఇలాంటి ఘటన పునరావృతం కాకుండా చర్యలు
- రాష్ట్ర స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ వెంకట నరసింహారెడ్డి, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, అడిషనల్ కలెక్టర్ బెన్ షాలం, ఎస్పీ యోగేష్ గౌతమ్






**మాగనూర్ కృష్ణ మేజర్ న్యూస్ :** నారాయణ పేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మాగనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వరుసగా కలుషిత ఆహారం వలన విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరుపుతున్నమని రాష్ట్ర స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ వెంకట నరసింహారెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, అడిషనల్ కలెక్టర్ బెన్ షాలం, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్, జిల్లా అధికారులతో కలిసి పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో నిలువ ఉంచిన బియ్యం స్టాకును ,వంటగదిని పరిసరాలను వంటకు ఉపయోగించే ఆహార పదార్థాల సరుకులను, వాటి నాణ్యతలను పరిశీలించారు. మిషన్ భగీరథ అధికారులు పరీక్షించిన పాఠశాలలో విద్యార్థులు తాగే నీటిని నమూనాలను క్షుణంగా పరిశీలించి, పాఠశాలలో ఏర్పాటు చేసిన వైద్య ఆరోగ్య శిబిరాని పరిశీలించి విద్యార్థులకు ఏ పరీక్షలు చేస్తున్నారని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సౌభాగ్య లక్ష్మి ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పత్రిక సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించేందుకు టీచర్స్ స్టూడెంట్ల

మిగతా 2లో

## గురుకుల పాఠశాలలో ఉరి వేసుకుని 7 వ తరగతి విద్యార్థి ఆత్మహత్య

- వారం రోజుల క్రితమే పాఠశాలలో చేరిన విద్యార్థి ప్రవీణ్
- తనను ఇంటికి తీసుకెళ్లాలని తల్లిదండ్రులకు ఫోన్లో కోరిన విద్యార్థి
- విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని రోడ్డు ఎక్కిన బీఆర్ఎస్, బిజెపి సిపిఎం పార్టీల నేతలు







**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా మదనాపురం రెసిడెన్షియల్ స్కూల్ (బాలుర గురుకులం)లో 7వ తరగతి చదువుతున్న ప్రవీణ్ (14) అనే విద్యార్థి బుధవారం ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలలోకి వెళితే ..మండల పరిధిలో కొన్నూర్ చెందిన తప్పెడ శ్రీనివాసులు, సత్యమ్మ దంపతులు తమ పిల్లలతో కలిసి బతుకుదెరువు కోసం హైదరాబాద్ వెళ్లారు. వారి చిన్నకుమారుడు ప్రవీణ్‌కు హైదరాబాద్‌లోనే గురుకుల పాఠశాలలో సీటు వచ్చింది. అక్కడే చదువుతుండగా తల్లిదండ్రులు తిరిగి తమ సొంత ఊరుకు రావాలని ఉద్దేశంతో.. తమ కుమారుడిని మదనాపూర్ గురుకుల పాఠశాలలో వారం రోజుల క్రితం చేర్పించారు. మంగళవారం రోజు కబడ్డీ ఆడుతుండగా చిన్నపాటి గాయం తగిలింది. ఈ విషయాన్ని తండ్రికి ఫోన్ చేసి తెలియజేసి.. తనను ఇంటికి తీసుకెళ్లాలని కోరినట్లు తెలిసింది. దీంతో తండ్రి తన కుమారుడికి సర్ది చెప్పి బుధవారం ఉదయం మీ బాబాయిని పంపి స్తానని చెప్పి బుజ్జగించినట్లు సమాచారం. ఈరోజు ఉదయం విద్యార్థులు అల్పాహారం తీసుకున్న తర్వాత అందరూ విద్యార్థులు తరగతి గదులకు వెళ్లగా ప్రవీణ్ తాను ఉంటున్న గదిలోకి వెళ్లి.. ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.



మిగతా 2లో

సూర్య
www.suryaa.com
గురువారం
28 నవంబరు 2024

## విజయ్ కుమార్ మృతి బాధాకరం : ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ కి 18 ఎకరాల భూమి దానం ఇచ్చిన దాత ఆరికెపూడి విజయ్ కుమార్ మృతి బాధాకరమని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ప్రకటనలో తెలిపారు. ఆయన మృతి పట్ల సంతాపం తెలియజేస్తూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. అయన కుటుంబానికి అండగా ఉంటానని పేర్కొన్నారు.

## బిజెపి ప్రాథమిక సభ్యత్వం చేయిస్తున్న బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి

### - రెండు బూతులలో 120 మంది సభ్యత్వం



**నర్వ మేజర్ న్యూస్:** బీజేపీ ప్రాథమిక సభ్యత్వంలో భాగంగా బుధవారం రోజు నర్వ మండలం కల్వల్ గ్రామంలో పర్యటించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి ఇంటింటికి వెళ్లి నరేంద్రమోడీ ఆధ్వర్యంలో భారతావని ఎలా అభివృద్ధి చెందుతున్నది ప్రజలకు తెలియజేస్తూ, 120 మందికి పైగా బీజేపీ సభ్యత్వం చేయించారు. ఇట్టి కార్యక్రమంలో భూత అధ్యక్షులు గాంధీ అంజిరెడ్డి, వాకిటి ఆంజనేయులు, మాజీ మండల అధ్యక్షులు వడ్డే ఆంజనేయులు, సీనియర్ నాయకులు గుండారెడ్డి, సాయిలు, భగవంతు, వడ్డే కిష్టప్ప, ముక్తుం అల్లి, తదితరులు పాల్గొన్నారు.

## రైతు పండగకు తరలి రావాలి

(మొదటి పేజీ తరువాయి)

చేసుకుంటున్నారని తెలిపారు. రైతులకు రైతు భరోసా ఇచ్చిన 3,4 నెలల్లోనే రూ. 18 వేల కోట్లతో 2 లక్షల రూపాయల వరకు రైతు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. గతంలో పని చేసిన ప్రభుత్వం లక్ష రూపాయల వరకు రుణమాఫీని విడతల వారీగా చేసి సగం చేయకుండా మిగిల్చి పోయిందన్నారు. అలాంటి మిగిల్చిపోయిన రుణాలతో సహా రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. మూడు రోజుల పాటు నిర్వహించే రైతు పండగలో రైతులకు నాణ్యమైన లాభసాటి వ్యవసాయ చేసేందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, యాంత్రిక పరికరాల ప్రదర్శన కొరకు దాదాపు 150 స్టాళ్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులు స్టాళ్లు పరిశీలన అనంతరం వారికి వ్యవసాయ శాస్త్రవేత్తలు, ప్రొఫెసర్లు, మేధావులతో శిక్షణ, అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. రైతు బిడ్డ అయిన మహబూబ్ నగర్ ముద్దు బిడ్డ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నవంబర్ 30న రైతు పండగకు విచ్చేయనున్నారని రాష్ట్రంలోని నలుమూలల నుండి రైతులు తరలి రావాలని పిలుపునిచ్చారు. రైతులు రావడానికి రవాణా సౌకర్యంతో పాటు భోజన ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గురువారం ఉదయం భూత్పూర్ మండల పరిధిలో ఏర్పాటు చేసిన రైతు పండగను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ప్రారంభించనున్నారనీ ఇట్టి వేడుకలకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాతో పాటు చుట్టుపక్కల జిల్లాల నుండి రైతులు అత్యధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## విద్యుత్‌శాఖలో వసూల్ రాజాలు..?

(మొదటి పేజీ తరువాయి)

వరకు ఖర్చు అవుతుంది. ఇలా చేయకపోయినా రూ. 10 నుంచి 15 వేలు చెల్లిస్తే చాలు పలు ప్రాంతాల్లో ప్యానల్ బోర్డు లేకుండానే అదనంగా ఒకటి, రెండు మీటర్లు కేటాయిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారు. ఏఈ నుంచి మొదలు ఏడీఈ, డీఈ, టెక్నికల్ ఏఈ ఇలా ప్రతి ఒక్క అధికారికి ఎంతో కొంత ఇస్తే కాని పనులు జరగడం లేదు. ఎవ్వరికీ డబ్బులు ఇవ్వకపోతే ఆఫీసుల చుట్టూ నెలల తరబడి తిరగాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. కొంతమంది అధికారులు కమర్షియల్ కేటగిరిలో ఉన్న కనెక్షన్ను డొమిస్టిక్ కేటగిరిలోకి మార్చుతూ డబ్బులు వసూలు చేసుకుంటున్నారు.

***- ఆన్లైన్ లో అన్ని సేవలు***

వినియోగదారుల సౌకర్యార్థం సంస్థ దాదాపు పలు రకాల సేవలను ఆన్లైన్ ద్వారా నిర్వహించేందుకు సౌలభ్యం కల్పించింది. కొత్త విద్యుత్ మీటర్ కనెక్షన్ల మంజూరు మొదలు.. అపార్ట్‌మెంట్లకు ప్యానల్ బోర్డుల కేటాయింపులు, కేటగిరీ మార్పులు, సర్వీస్ వినియోగదారుల పేరు మార్పు, కరెంటు బిల్లుల్లో ఏవైనా లోపాలు తదితర సేవలు పొందేందుకు సంస్థ వెబ్‌సైట్ ద్వారా వినియోగించుకునే అవకాశం కల్పించారు. నేరుగా మొబైల్ యాప్‌ల ద్వారా సేవలను వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయి.

***- తగ్గిన కొత్త సర్వీస్ రేట్లు***

కొత్త సర్వీస్ అప్లికేషన్స్ ఫీస్ గత నాలుగు వారం రోజుల క్రితం తగ్గాయి. ఒకటవ కేటగిరికి 1కెవి రూ.1425, 2కెవికి రూ.2825, 3కెవికి రూ.7025 డిడి చెల్లించాల్సి ఉంటుంది. అలాగే రెండో కేటగిరిలో 1కెవి రూ.2050, 2కెవి రూ.4050, 5కెవి రూ.10,050 డిడి చెల్లించాల్సి ఉంటుంది.

***- ఎవరికి డబ్బులు ఇవ్వొద్దు : ఎస్ఈ భాస్కర్***

వినియోగదారులు సంస్థకు ఆన్లైన్ లేదా డిడిల రూపంలో రుసుము చెల్లించి సేవలు పొందవచ్చు. ఎవరికి డబ్బులు ఇవ్వాలిన అవసరం లేదు. ఎవరైనా అదనంగా డబ్బులు అడిగితే మా దృష్టికి తీసుకొస్తే చర్యలు తీసుకుంటాం.

## సమగ్ర విచారణ చేస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)



కమిటీలు వేస్తామని రాష్ట్ర స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ వెంకట నరసింహారెడ్డి అన్నారు. నారాయణపేట్ జిల్లా మాగనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వారం రోజుల్లో ఒకే పాఠశాలలో మూడుసార్లు ఫుడ్ పాయి జన్ కావడంతో బియ్యం స్టాక్, వంటగది పరిసరాలను తనిఖీ చేసి పౌష్టికాహార ఆహారంతో కూడిన నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలన్ని ఉపాధ్యాయుల కు సూచించారు. ఈ ఘటన రాష్ట్రస్థాయిలో చర్చ జరగడంతో ప్రత్యేకంగా పాఠశాలకు వచ్చినట్లు తెలిపారు. ఈ ఘటనను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రవ్యాప్తంగా స్టాండర్డ్ ఆపరేటింగ్ కమిటీ ఏర్పాటు చేస్తున్నామన్ని పేర్కొన్నారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన టీచర్స్,స్టూడెంట్ కమిటీలు పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకంలో వండుతున్న అన్ని ఆహా ర పదార్థాల సరుకులను వంట చేయక ముందే క్షుణ్ణంగా పరిశీలించాలన్ని సూచించారు. వంట వండిన తర్వాత కూడా వంటకాలను టేస్ట్ చేయాలని, ప్రతి వివరాలు రిజిస్టర్లో నమోదు చేసుకోవాలని సూచించారు. మాగనూర్ ఘటనతో విద్యార్థులు తల్లిదండ్రుల మనస్థైర్యం తగ్గుతుందని ఆలోచనతో వారికి మనోధైర్యాన్ని కల్పించాలని ఉద్దేశ్యంతో వచ్చినట్లు తెలిపారు. ఈ ఘటనను గుణపాఠంగా తీసుకొని రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశామన్నారు.

***అన్ని జాగ్రత్తలు తీసుకున్నాం..***

నిన్న మంగళవారం జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనలో అన్ని జాగ్రత్తలు చర్యలు తీసుకోవడం జరిగిందని కలెక్టర్ సిక్త పట్నాయక్ తెలిపారు. స్టోర్ రూం, చెకింగ్ చేసి మొత్తం వంట వస్తువులను ఫ్రెష్ గా ఉన్న వాటిని తీసుకొని విద్యార్థులకు వడ్డించామన్నారు. నిన్న మధ్యాహ్నం భోజనంలో 400 మంది విద్యార్థులతో పాటు స్థానిక తహశీల్దార్, ఉపాధ్యాయులు, కొంతమంది మీడియా వారు కూడా భోజనం చేశారన్నారు.

***తిను బండరాలవల్లే విద్యార్థులు అస్వస్థత..***

విద్యార్థులు బయట దుకాణాలలోని తిను బండరాలను తినడం వల్లనే కొంతమంది విద్యార్థులకు అస్వస్థత జరిగిందని కొంత విద్యార్థులు స్వల్ప జ్వరంతో ఉన్నట్లు తెలిసిందని, విద్యార్థులు పచ్చి కంది కాయ లు తిన్నట్లు విద్యార్థులతో మాట్లాడే సమయంలో తెలిసినట్లు తెలిపారు. విద్యార్థులు అందరూ ఆరోగ్యంగా , క్షేమంగా ఉన్నట్లు తేలిపారు. ఏది ఏమైనా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదని సైకలాజిక కోణంలో విచారణ చేయడం జరుగుతుం దన్నారు. ఈరోజు ప్రతి విషయాన్ని ప్రతి ఆహార పదార్థాల వస్తువులను క్షుణ్ణంగా పరిశీలించి మళ్లీ విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం వడ్డించిన్నట్లు తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు అన్ని రకాల హెల్త్ చెకప్ కోసం ప్రత్యేక మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశామన్నారు. మధ్యాహ్నం విద్యార్థులతో కలిసి రాష్ట్ర స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ వెంకట నరసింహారెడ్డి, కలెక్టర్ సిక్త పట్నాయక్, ఎస్పీ యోగేష్ గౌతమ్ లు, జిల్లా అధికారులు మధ్యాహ్న భోజనం చేశారు.

***విద్యార్థులకు పౌష్టికాహారమైన భోజనం అందించాలి..***

విద్యార్థులకు పౌష్టికాహారం ఆహారంతో కూడిన నాణ్యమైన భోజనం అందించాలని విద్యార్థి సంఘాలు పిడిఎస్ యు,ఏబీవీపీ ఎస్ఎఫ్ఐ, ప్రజా సంఘాలు,బిజెపి ,సిపిఎం పార్టీల నాయకులు పాఠశాల సందర్శనకు వెళ్లే క్రమంలో పోలీసులు వారిని అడ్డుకున్నారు. పాఠశాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలులో ఉందని ఎవరిని లోపలికి అనుమతించమని పోలీసులు చెప్పడంతో రోడ్డుపైనే బిటాయించి ఆందోళనలు చేశారు. ఆందోళనకా రులను పోలీసులు వారి వాహనాలలో పోలీస్ స్టేషన్ కు తరలించారు.

***పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు..***

ఈ స్కూల్లో ఫుడ్ పాయిజన్ ఘటనతో అధికారులు మేల్కొని పాఠశాలలో సీసీ కెమెరాలు బిగించారు. పాఠశాల ముఖ్య గదులు , పాఠశాల ఆవరణ ,భోజనశాల, వంటగది ,తదితర ప్రాంతాలలో సీసీ కెమెరాలు పాఠశాల ప్రధాన కార్యాలయనికి అనుసంధానం చేశారు.

## 7 వ తరగతి విద్యార్థి ఆత్మహత్య

(మొదటి పేజీ తరువాయి)

ఈ సంఘటనను గుర్తించిన ఇతర విద్యార్థులు వెంటనే ప్రిన్సిపల్ ఉపాధ్యాయులకు తెలియజేశారు. వారు హుటాహుటిన వనపర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తేల్చారు. సంఘటన ఉదయం జరిగినప్పటికి మధ్యాహ్నం వరకు విషయం వెలుగులోకి రాకుండా జాగ్రత్త పడ్డారు. కానీ విషయం క్షణాలలో బయట తెలిసిపోవడంతో.. స్థానిక బీ బిజెపి సిపిఎం పార్టీల నాయకులతో పాటు విద్యార్థి సొంత గ్రామమైన కొన్నూరు గ్రామానికి చెందిన వారు ఆందోళనకు దిగి మదనాపురం కొత్తకోట రోడ్డుపై దాదాపు మూడు గంటలపాటు రాస్తారోకో నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థి ప్రవీణ్ కుటుంబానికి న్యాయం చేయాలని 50 లక్షల రూపాయల నష్టపరిహారంతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ధర్నా నిర్వహించారు దాదాపు మూడు గంటల పాటు రాస్తారోకో నిర్వహించడంతో పెద్ద ఎత్తున రోడ్డుపై వాహనాలు నిలిచిపోయాయి పోలీసులు కలగజేసుకొని ఆందోళనకారులను చెదరగొట్టడంతో రోడ్డు ను క్లియర్ చేశారు గురుకుల పాఠశాల గేట్లను తెరుచుకొని వెళ్లి..చూడడంతో విద్యార్థి మృతి చెందిన సంఘటన బహిర్గతం అయ్యింది. కాగా విద్యార్థి మృతదేహానికి పోస్టుమార్టం నిమిత్తం వనపర్తి ఆసుపత్రికి తరలించారు. తాహసిల్దార్ అబ్రహం లింకన్, డిఎస్పి వెంకటేశ్వర్లు,సీఐశివ కుమార్ ఎస్ఐలు శేఖర్ రెడ్డి, మంజునాథ్ రెడ్డి, సంఘటన చేరుకొని దర్యాప్తు చేపట్టారు.

## విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్న ప్రభుత్వం మండల విద్యాధికారి రవీంద్ర బాబు





**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల పారుచర్ల, పాఠశాలను సందర్శిం చడం జరిగింది. సందర్శన లో భాగంగా ప్రతి సోమవారం మరియు బుధవారం శుక్రవారం, వారానికి మూడుసార్లు పెట్టే గుడ్లను పరిశీలించి మంచిగా ఉన్న గుడ్లను విద్యార్థులకు అందించాలని మరియు చెడిపోయిన గుడ్లను తీసివేయాలని పిల్లల ఆరోగ్యం విషయంలో ప్రభుత్వం చాలా సీరియస్ గా ఉందని ఈ సందర్భంగా వంట ఏజెన్సీలకు తెలపటం జరిగింది. మరియు బియ్యాన్ని బాగుగా కడిగి మీరు కూడా పరిశుభ్రంగా ఉండి వంట చేయాలని ఈ సందర్భంగా వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సరోజమ్మ మరియు ఉపాధ్యాయులు రాజశేఖర్ మరియు సిఆర్పి నర్సింలు ఉన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో అల్పాహారం అందజేత





**మక్తల్ మేజర్‌న్యూస్:** పట్టణ కేంద్రంలోని ప్రభుత్వాసు పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులకు ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు అల్పాహారం అందజేసినట్లు కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఎ.రవికుమార్ తెలిపారు. సుమారు 20 మందికి పైగా విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అల్పాహారం పంపిణీ చేశామని అన్నారు. అంతకుముందు రాత్రి విద్యార్థుల తల్లిదండ్రులకు దుప్పట్లను సైతం పంపిణీ చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో నూరుద్దీన్, ఫయాజ్, ఉస్సాముద్దీన్ , నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

### - జిల్లా చైల్డ్ లైన్1098 నిర్వాహకురాలు ప్రమీల



**తెలకపల్లి మేజర్‌న్యూస్:** బాలల హక్కుల పరిరక్షణ అందరూ బాధ్యతగా తీసుకోవాలని వారి హక్కుల రక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా చైల్డ్ లైన్1098 నిర్వాహకురాలు ప్రమీల అన్నారు.బుధవారం మండల పరిధిలోని ఆలేరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో బాలల హక్కుల పరిరక్షణపై, బాల్యవివాహాల నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలని బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలను వివరించారు ప్రతి విద్యార్థి బడిలో ఉండాలని చిన్నారులను పనిలో ఉంచరాదని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి నరహరి, ఉపాధ్యాయులు చంద్రశేఖర్ ,వీరోజీ, బచ్చన్న, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు రైతు సదస్సు : ఏఓ ప్రియదర్శిని



**వంగూరు మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్‌లో నేడు నిర్వహించే రైతు సదస్సుకు మండల రైతులు హాజరుకావాలని మండల వ్యవసాయ అధికారి ప్రియదర్శిని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే రైతు సదస్సులో మండల రైతులు పాల్గొని వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక మార్పుల గురించి అవగాహన పెంచుకోవచ్చున్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలైన పాడి పరిశ్రమ మత్స్య తదితర రంగాల విధానాలపై వివరణలు వీడియో ప్రదర్శనలు ఉంటాయన్నారు.ఆసక్తి గల రైతులందరూ రైతు సదస్సులో పాల్గొనాలని తెలిపారు. మండల కేంద్రం నుండి ఎనిమిది గంటలకు బస్సు బయలుదేరుతుందని మండల పరిధిలోని తొమ్మిది క్లస్టర్ల ఏఈఓల ఆధ్వర్యంలో రైతు లందరూ సకాలంలో హాజరు కావాలని కోరారు.

## "ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం"

### - పిరమిడ్ మ్యూచువల్ సొసైటీ నిజామాబాదు మాస్టర్ శరత్ చంద్ర



**అమరచింత, మేజర్ న్యూస్:** ప్రతినిత్యం ధ్యానం ను అలవర్చుకున్నట్లయితే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తయారవుతారని పిరమిడ్ మ్యూచువల్ సొసైటీ నిజామాబాద్ మాస్టర్ శరత్ చంద్ర అన్నారు. బుధవారం అమరచింత మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలికల పాఠశాల, విజేత మోడల్ స్కూల్ లో ధ్యానం అంటే శ్వాస మీద ధ్యాస అనే అంశంపై అవగాహన కల్పిస్తూ విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా శరత్చంద్ర మాట్లాడుతూ మానవులందరూ ధ్యానం మీద ధ్యాస ఉన్నట్ల యితే జీవితంలో ఆనందంగా ఉంటారని తెలిపారు. విద్యార్థులందరూ ప్రతిరోజు ధ్యానం చేసినట్లయితే ఏకాగ్రతతో చదువులను శ్రద్ధతో అభ్యసిస్తారని విద్యార్థులకు ఆయన అవగాహన కల్పించారు. ధ్యాన విశిష్టత గూర్చి విద్యార్థులకు అనేక రకాలుగా ధ్యాన శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అమరచింత పిరమిడ్ మ్యూచువల్ సొసైటీ మాస్టర్ దోమ వెంకటేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఐజ మండలంలో విద్యుత్ అంతరాయం

**ఐజ మేజర్ న్యూస్ :** గద్వాల్ జిల్లా మండలంలో నేడు విద్యుత్ అంతరాయం ఉండబోతుంది అని ఏడిఈ,ఏఈ లు తెలిపారు. గురువారం రోజు మధ్యాహ్నం 2:30 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు 33 కెవి ఐజ ఫీడర్లో చెట్లు నరికివేత కార్యక్రమం ఉంటుందని అలాగే పోల్స్ స్ట్రయిటేనింగ్ పనిలో భాగంగా ఐజ టౌన్ , బింగి దొడ్డి, ఎక్లాస్ పురం, దేవ బండ, జడిదొడ్డి పరిసర గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ప్రజలు దీనికి సహకరిస్తూ వారి వారి పనులను తదనుగుణంగా మార్చుకోవాలని ఏడిఈ గోవిందు , ఏఈ నరేందర్ లు పత్రికా ప్రకటనలో తెలిపారు.

# మిడ్జిల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు

## - జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి చేసిన కృషి ఫలించనున్నది





**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల కేంద్రంలో త్వరలోనే ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పడనున్నది. జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి చేసిన కృషి ఫలించనున్నది. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశానుసారం మిడ్జిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు సంబంధించి అధికారులు బుధవారం "ఫీజబుల్టి" సర్టిఫికెట్ ఇచ్చేందుకు అవసరమైన వివవరాలను సేకరించారు. కళాశాల ఏర్పాటులో తీసుకోవాల్సిన చర్యలతో పాటు అందుబాటులో ఉన్న ప్రభుత్వ భవనాలు తదితర అంశాలపై స్థానిక విద్యాశాఖ అధికారులతో పూర్తి వివరాలు సేకరించారు. విద్యార్థుల లభ్యత, పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ ఇంటర్ కళాశాలల వివరాలు ,విద్యార్థుల సంఖ్య జిల్లా ఇంటర్ బోర్డ్ ఉన్నతాధికారుల తో మాట్లాడారు.మిడ్జిల్ లో డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేయడంతో మండలంతో పాటు ఆనుకుని వున్న రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలానికి చెందిన 14 గ్రామాలు, నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలానికి చెందిన దాదాపు 10 గ్రామాల విద్యార్థులకు ఉపయోగంగా వుంటుంది. ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు కోసం ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చేసిన విజ్ఞాపన మేరకు సానుకూలంగ స్పందించిన సీఎం రేవంత్ రెడ్డికి మిడ్జిల్ మండల ప్రజలు, విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు, విద్యాభిమానులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# 6 గ్యారంటీల అమలులో ఘోరంగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం

## - బిజెపి రాష్ట్ర నాయకులు మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారంటీ లు అమలు చేయడంలో విఫలమైందని బీ జే పి సీనియర్ నాయకుడు, రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి విమర్శించారు .బుధవారం మండలంలోని నాచహల్లి గ్రామంలో భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు రామన్న గారి వెంకటేశ్వర రెడ్డితో కలిసి బూత్ కమిటీ ఎన్నిక సందర్భంగా మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పార్టీ నుండి వార్డ్ మెంబర్, సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటీసీ, సింగిల్ విండో ఎన్నికల్లో పోటీ చేసి సత్తా చాటుదామని ప్రతినెలా చివరి ఆదివారం ప్రధాని నరేంద్ర మోడీ గారు దేశ ప్రజానికంతో సంభాషించే మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని విని కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామంలోని ఇంటింటికి తెలియజేయాలని గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేసే ఉద్దేశంతో బూత్ కమిటీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.బూత్ కమిటీ అధ్యక్షుడిగా కావలి అంజనేయులు, కార్యదర్శిగా బర్ల మల్లేష్, మాన్ కీ బాత్ ప్రముఖ్ మిద్దె శ్రీకాంత్, వాట్సాప్ గ్రూప్ ప్రముఖ్ నవీన్, సభ్యులుగా సురేష్ గౌడ్, బర్ల వెంకటేష్, మిద్దె శివ, సాయికుమార్, శివకుమార్, లక్ష్మయ్య, పెంటయ్యలను ఎన్నుకున్నారు.

## రాష్ట్ర మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన చైర్ పర్సన్ మంగమ్మ



**అమరచింత, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ శాఖ సిడిఎంఎ డైరెక్టర్, కమిషనర్ టీ.కే.శ్రీదేవి నూతనంగా బాధ్యతలను స్వీకరించిన సందర్భంగా బుధవారం అమరచింత పురపాలక చైర్పర్సన్ వి. మంగమ్మ నాగభూషణం గౌడ్ లు మర్యాదపూర్వకంగా హైదరాబాదులో కలిశారు. హైదరాబాదులోని రాష్ట్ర మున్సిపల్ కార్యాలయంలో టీ.కే. శ్రీదేవికి మర్యాదపూర్వకంగా అమరచింత చైర్ పర్సన్ వి. మంగమ్మ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన నాభిశిలా (బొడ్రాయి) ప్రతిష్ఠాపన మహోత్సవం

**దామరగిద్ద మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని కంసాన్‌పల్లి గ్రామంలో నూతన నాభిశిలా (బొడ్రాయి) మహోత్సవం మొదటి రోజు వైభవంగా ప్రారంభమయింది. ఈ యొక్క కార్యక్రమము మూడు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుంది.గ్రామంలోని ఆడపడుచులందరు వచ్చి నూతన నాభిశిలా బొడ్రాయిని పవిత్ర జలంతో కడిగి పూజలో పాల్గొంటారు.ఇట్టి కార్యక్రమంలో భాగంగా మొదటిరోజు బుధవారం ఉదయం మారుతి పూజ,అంకుర్పణ పుణ్యవచనము మరియు మధ్యాహ్నం జలది వాస పూజ కార్యక్రమం నిర్వహించారు.అదేవిధంగా రెండవరోజు గురువారం ఉదయం హెూమము ,ధాన్యాదివాసము మరియు మధ్యాహ్నం సయ్యాది వాస పూజ కార్యక్రమం ఉంటుందని,అలాగే మూడవ రోజు శుక్రవారం ఉదయం బ్రహ్మీ ముహూర్తంలో నాభిశిల బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమం, తదుపరి తీర్థ ప్రసాద, అన్నదాన కార్యక్రమం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని గ్రామ పెద్దలు,యువకులు పేర్కొన్నారు.

**IN THE COURT OF MOTOR ACCIDENT CLAIM TRIBUNAL CUM III ADDL DISTRICT JUDGE:: MAHABUBNAGAR**

O.P No. 354 of 2023

Between:
Rodda Chandi Eswar Rep by Rodda Veeraswamy
…Petitioner

And

A Venkatswami Goud and others
…Respondent.

**NOTICE**

To,
A Venkataswami Goud S/o Appala Shivayya Goud, Aged: Major, Owner cum rider of Car bearing no TS 08 FR 9009, R/o Madura Nagar Colony, Achampet
……Respondent No. 1

Take notice that the above O.P filed for compensation under section 166 of M.V.Act, 1988 against you and another and it is posted on 10/12/2024 for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Court on 10/12/2024 at 10.30 AM the petition will be decided ex-party.

"By the order of the Court"

**G KARTHIK,** B.Tech.,LL.B,
Advocate,
H.No.7-4-5/2, Venkateshwara colony,
Mahabubnagar.

సూర్య
www.suryaa.com
గురువారం
28 నవంబరు 2024

## ప్రజాపాలన విజయోత్సవాలలో వ్యాసరచన పోటీలు



**ధరూర్ మేజర్‌న్యూస్:** మండలకేంద్రంలోనీ జెడ్పిహెచ్ఎస్ ధరూర్ పాఠశాలలో మండల స్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఇందులో అంశం ఏమిటంటే పునరుత్పాదక శక్తి వనరులు. అనే అంశం పైన వ్యాసరస పోటీలు నిర్వహించడం జరిగింది. ఇక్కడ విజేతలుగా ఎంపిక కాబడిన వారు నేడు బాల భవన్ గద్వాల లో జిల్లాస్థాయి పోటీలలో పాల్గొనడం జరుగుతుంది ఈ కార్యక్రమానికి ధరూర్ మండల విద్యాశాఖ అధికారి రవీంద్ర బాబు ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీహరి, వనజ, రాఘవేంద్ర, ఆంజనేయులు ఎల్ల స్వామి శ్రీనివాసులు మరియు సిఆర్పి నరసింహులు పాల్గొనడం జరిగింది.

## పాఠశాల అదనపు గదుల స్థల పరిశీలన



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో అదనపు గదుల నిర్మాణం కై బుధవారం పంచాయతీరాజ్ శాఖ డిప్యూటీ ఇంజనీర్ ప్రవీణ్ కుమార్, అసిస్టెంట్ ఇంజనీర్ నవీన్ కుమార్ లు పాఠశాల ఆవరణలోని స్థల పరిశీలన చేశారు. విద్యార్థులకు అదనపు గదుల నిర్మాణం కు స్టేట్ మ్యాచింగ్ గ్రాంట్ కింద 20 లక్షలు మంజూరు అయ్యావని ప్రవీణ్ కుమార్ తెలిపారు. రెండు అదనపు గదుల గాను నిర్మాణం చేపట్టుటకు నిధులు మంజూరు అయ్యావని తెలిపారు. ఒక మూడు నెలల లోపల అదనపు గదుల నిర్మాణం పూర్తి చేయాలని కాంట్రాక్టర్కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రజలను కలవడం తృప్తిగా ఉంది
### - ట్రైనీ ఐపీఎస్ శరణ్ గోపీనాథ్



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** శిక్షణలో భాగంగా కేంద్ర సర్వీసుల అధికారుల బృందం గతవారం రోజులుగా మండలంలోని తీగలపల్లి గ్రామపంచాయతీనీ క్షేత్రస్థాయిలో పరిశీలనకు వచ్చిన బృందం,నిన్న మండల కేంద్రంలోని, స్థానిక పోలీస్ స్టేషన్,ప్రభుత్వ ఆస్పత్రిని,ప్రభుత్వ పాఠశాలలను, అంగన్వాడి కేంద్రాలను, వ్యవసాయ క్షేత్రాలను, గ్రామీణ ప్రజల వృత్తి జీవన విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రజల జీవన విధానం వారి సాంస్కృతి సాంప్రదాయాలు ఆర్థిక,స్థితిగతులను దగ్గరుండి పరిశీలించడం చాలా తృప్తిని ఇచ్చిందని,భవిష్యత్తులో విధి నిర్వాహనకు ఈఅనుభవం ఉపయోగపడుతుందని, ఈపర్యటనలో మాకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయరాం నాయక్, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీఓ బద్రు నాయక్, ఎంఈఓ నాగ్యనాయక్, ఏపీఓ జ్యోతి, పంచాయతీ కార్యదర్శి నరేందర్, తీగలపల్లి ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

# రేపు దీక్ష దివస్‌ను విజయవంతం చేద్దాం

### - జిల్లా కేంద్రానికి పెద్ద ఎత్తున తరలి రావాలి
### - బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులుయస్. రాజేందర్ రెడ్డి





**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** పార్టీ అధిష్టానం పిలుపుమేరకు రేపు తెలంగాణ రాష్ట్ర మొత్తం పండగల జరుపుకునే కార్యక్రమం భాగంగా మన నారాయణపేట జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యం నందు రేపు జరగబోయే దీక్ష దివాస్ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని బుధవారం రోజు బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశంలో నారాయణపేట తొలి శాసనసభ్యులు మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. "తెలంగాణ వచ్చుడో... కేసీఆర్ సచ్చుడో" అని నినదించి తన ప్రాణాలను సైతం లెక్కచేయ కుండా, ఉద్యమ నాయకుడు కేసీఆర్ ప్రత్యేక తెలంగాణ సాధనే లక్ష్యంగా 2009 నవంబర్ 29న ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించిన రోజు ఇది. కావున రేపు జిల్లా కేంద్రంలో జరిగే దీక్షా దివస్ కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. అలాగే మక్తల్ మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ, దీక్ష దివాస్ జిల్లా ఇంచార్జ్ కోటి రెడ్డి జిల్లా పార్టీ నాయకులతో కలిసి, సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ 29, 2009న కేసీఆర్ చేపట్టిన నిరాహార దీక్షను మరొక్కసారి యాది చేసుకుంటూ బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు నవంబర్ 29న నారాయణపేట జిల్లా కేంద్రంలో దీక్ష దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిద్దాం అన్నారు. స్వరాష్ట్ర కల సాకారానికి పునాది వేసిన రోజుగా తెలంగాణ చరిత్రలో నిలిచిపోయే శుభదినం.. ఈ సందర్భంగా నవంబర్ 29వ తేదీన దీక్షా దివస్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించవలసిన విధివిధానాలపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి దీక్ష దివస్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ తెలంగాణ సమాజాన్ని ఐక్యం చేసిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ, ఉద్యమ స్ఫూర్తిని ప్రజలకు గుర్తు చేయాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పదాదికారులు, ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన ఈ.పి.యఫ్ అవగాహన శిబిరం



**నారాయణపేట ప్రతినిధి మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలోని బ్రిలియంట్ గ్రామర్ పాఠశాలలో చేపట్టిన ఈపీఎస్ అవగాహన శిబిరం బుధవారం విజయవంత మైంది. ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ ప్రాంతీయ కార్యాలయం మాదాపూర్, హైదరాబాద్ ప్రతి నెల 27 న నిధి ఆప్కే నిఖట్ – 2.0 (భవిష్యనిది సంస్థ ఉద్యోగుల నిర్వహిస్తుందని ఉద్యోగుల సమస్యలు అక్కడికి అక్కడే పరిష్కారము చూపుతోందన్నారు. ఈ కార్యక్రమములో పాఠశాలలోని ఈ హి.యస్ చందాదారుడి అధిక సంఖ్యలో పాల్గోని వారి వారి సమస్యలను అడిగి నివృతి చేసుకున్నారు. ఉద్యోగుల కె.వై.సి ఆధారుతో అనుసంధానము మరియు ఎలక్ట్రానిక్ నామినేషన్ ఏలా చేసుకోవాలనే అవగాహన కల్పించారు. ఈ.పి.యఫ్ సంస్థ ద్వారా అందుతున్న పింఛను, ఇన్సూరెన్స్ మరియు పి.యఫ్ ఈ పథకాలలో అందుతున్న ప్రయోజనాలు వాటికి ఉద్యోగులు ఏలా ఆధారు బ్యాంకు పాన్ కార్డులను ఏలా అను సందించుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమములో ఈ. పి.యఫ్ ప్రాంతీయ కార్యలయములోని నారాయణపేట జిల్లా నోడల్ అధికారి డి. బబుల్నాధ్ నాయక్, సీనియర్ అధికారులు సత్యశ్రీనివాస్ బీపన్ చక్రవర్తి కె.బి.రాధ ప్రిన్సిపాల్ పాఠశాల సిబ్బంది పాల్గోన్నారు.

## కార్మికులు సమస్యలపై తీర్మానం ప్రవేశపెట్టిన బాల్ రామ్




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బుధవారం రోజు దొడ్డి కొమురయ్య హాలులో జరిగిన సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో నారాయణపేట జిల్లా ఉద్యోగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై తీర్మానం ప్రవేశపెట్టినట్లు సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్ తెలిపారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు సిఐటియు నిర్వహించిన పోరాటాలు పై ఆయన ప్రసంగించారు. కార్మికులు ఎదుర్కుంటున్న సమస్యలు సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల దృష్టికి తీసుకెళ్లారు. అంగన్వాడీలకు గ్రాటివిటీ అమలు, ఆశాలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ,మధ్యాహ్న బోజన కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని , మున్సిపల్, గ్రామపంచాయతీ కార్మికులకు,అర్పిలు,%ఎఘ%లకు ,ఉపాధి క్షేత్ర సహాయకులుకు,కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ,కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులందరిని పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో సిఐటియు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు చుక్క రాములు పాలడుగు భాస్కర్లతో పాటు 33 జిల్లాల సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారని ఆయన తెలిపారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం – ఎస్సై బి నరేష్






**తెలకపల్లి మేజర్ న్యూస్ :** సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరమని స్థానిక ఎస్సై బి నరేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మహాత్మా జాతి రావు పూలే బాలికల పాఠశాలలో తెలకపల్లి పోలీస్, షీ టీం, మరియు భరోసా కేంద్రం వారి ఆధ్వర్యంలో విద్యార్థినీలకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ షీ టీం యొక్క ప్రాముఖ్యత, షీ టీం ఏ విధంగా పనిచేస్తుంది, మహిళలపై జరిగే నేరాల గురించి మరియు మొబైల్ ఫోన్ ద్వారా ఇన్స్టాగ్రామ్, వాట్సాప్, టెలిగ్రామ్,స్నాప్ చాట్ లాంటి సోషల్ మీడియా అప్లికేషన్ తో గుర్తుతెలియని వ్యక్తులతో పరిచయం ఏర్పాటు చేసుకొని వాటి వల్ల జరిగే ప్రమాదాల గురించి వివరించారు. అదేవిధంగా గుడ్ టచ్ బాడ్ టచ్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు ఏదైనా సమస్య వచ్చినట్లయితే షీ టీం నెంబర్ 87 12657676 సంప్రదించగలరు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై బి నరేష్ తోపాటు సీటీ ఇన్చార్జి ఉమెన్ ఎస్సై విజయలక్ష్మి, వెంకటయ్య,భరోసా కోఆర్డినేటర్ శ్రీలత, జ్యోతి, పాఠశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలికలకు కొనసాగుతున్న కరాటే శిక్షణ

**నారాయణపేట జిల్లాప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణపేట మండలం పేరపళ్ళ పాఠశాలలో విద్యార్థినులకు కరాటే శిక్షణ ఇస్తున్నారు. బాలికల స్వయం సంరక్షణకై తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతి పాఠశాలలో బాలికలకు కరాటే నేర్పిం చడం జరుగుతున్నది. అందులో భాగంగా ప్రాథమికోన్నత పాఠశాలలో కరాటే మాస్టర్ అనురాధ ప్రతిరోజు ఉదయం ఒక గంట విద్యార్థులకు కరాటే మెళకువలు నేర్పిస్తు న్నారు. కార్యక్రమం మండలంలోని చాలా పాఠశాలల్లో నిర్వహిస్తున్నారు .ఈ శిక్షణ కార్యక్రమం మూడు నెలల పాటు కొనసాగుతుందని అధ్యాపకుడు దూస సీతారాములు తెలిపారు.

## జాతీయ స్థాయి పోటీలకు జిల్లా క్రీడాకారుడు



**మహబూబ్‌నగర్ స్పోర్ట్స్ మేజర్‌న్యూస్:** డిసంబర్ 1 నుండి 6వ తేదీ వరకు పంజాబ్ రాష్ట్రం లోని అమృతసర్ లో జరుగబోయే 24వ సట్- జూనియర్ జాతీయస్థాయి ఉష్ ఆల్ ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొను టకు తెలంగాణ రాష్ట్ర జట్టుకు మహబూబ్నగర్ జిల్లా క్రీడాకారుడు సయ్యద్ అజీల్ ఉస్క్ విభాగంలో ఎంపికైన నేపథ్యంలో బుధవారం మహబూబ్ నగర్ జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్షుడు ఎంపీ వెంకటేష్ శాలువాతో సన్మానించి అభినందించారు. జాతీయ స్థాయి పోటీలలో విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర జట్టుకు శిక్షకుడిగా సయ్యద్ అశ్వక్ ను అభినందించారు. కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా ఉష సంఘం అధ్యక్షుడు మెహమ్మద్ షకీల్, ఉపాధ్యక్షుడు యం.డి. ఖజా ఖాన్, కార్యదర్శి తాజుద్దీన్, కోశాధికారి ఇల్యాస్ లు అభినందించారు.

## బాల్యవివాహాలు చట్టరిత్యా నేరం

### - జిల్లా కోర్టు చీఫ్ లీగల్ డిఫైన్ కౌన్సిల్ పుట్టపాగ రఘుపతి



**పాలమూరు మేజర్ న్యూస్ :** బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని జిల్లా కోర్టు చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫైన్ కౌన్సిల్ పుట్టపాగ రఘుపతి అన్నారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం స్థానిక మాడ్రన్ హైస్కూల్లో ఏర్పాటుచేసిన బాలవివాహ ముక్తుభారత్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 18 సంవత్సరాల లోపు బాలికలకు పెళ్లిళ్లు చేయవద్దని, చిన్న వయసులో పెళ్లిళ్లు చేసుకోవడం వల్ల పుట్టిన పిల్లలకు,తల్లికి చాలా ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు. బాల బాలికలకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో మాడన్ హై స్కూల్ ప్రిన్సిపల్ శ్రీధత్తు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## తుల్జా భవాని పూజలో పాల్గొన్న దుష్యంత్ రెడ్డి



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కాకర్జాల తండాలో నిర్వహించిన తుల్జా భవాని పూజకుఎల్.హెచ్.పి.ఎస్ మండల అధ్యక్షుడు సంతోష్ నాయక్ ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీ మాజీ డిసిసి అధికార ప్రతినిధి,నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జనంపల్లి దుష్యంత రెడ్డి హాజరైనారు. ఈ కార్యక్రమంలో నవాబుపేట్ మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం, ఎల్.హెచ్.పి. ఎస్ గౌరవ అధ్యక్షుడు శంకర్ నాయక్,కారుకొండ భూపాల్ రెడ్డి, దేపల్లి వెంకటే ష్ గౌడ్, ఎఎంసి డైరెక్టర్ శంకర్ నాయక్,ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సదస్సును సద్వినియోగం చేసుకోవాలి

### - దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** నవంబర్ 28 నుండి 30వ తేది వరకు మహబూబ్ నగర్ జిల్లాలో నిర్వహించబోతున్న రైతు పండగకు 30వ తేదీన పాలమూరు ముద్దు బిడ్డ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి రాబోతున్నారని, అందుకు భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లు దేవరకద్ర శాసన సభ్యులు జి మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం భుత్పూరు మండల పరిధిలో ఏర్పాటు చేస్తున్న రైతు పండగ ఏర్పాట్లను శాసన సభ్యులు పర్యవేక్షించారు. రైతు స్టాళ్లు, అవగాహన సదస్సు వేదిక, పబ్లిక్ మీటింగ్ ఏర్పాట్లు, రాష్ట్రంలోని నలుమూలల నుంచి విచ్చేయనున్న రైతు సోదరులకు వాహన పార్కింగ్, భోజన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాట్ల పై మీడియాతో మాట్లాడుతూ పార్టీలకతీతంగా రైతులకు వారు పండిస్తున్న పంటల సాగు పై సాంకేతిక శిక్షణ శాస్త్రవేత్తలు, ప్రొఫెసర్లు, మేధావులచే అవగాహన కల్పించడానికి రైతు సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చినందున, సన్న రకం వరి పంటకు బోనస్ ఇస్తున్నందున రైతులు పండగ చేసుకుంటున్నారని అందుకే రైతు పండగ జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ రైతు పండగను నవంబర్ 28 న ఉదయం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ప్రారంభించబోతున్నారని, మొదటి రెండు రోజులు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా, చుట్టుప్రక్కల జిల్లాల నుంచి రైతులు విచ్చేయనున్నారు. నవంబర్ 30న రాష్ట్రం నలుమూలల నుంచి రైతులు వస్తారని అదేరోజు రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొని, రైతులనుద్దేశించి ప్రసంగిస్తారని తెలియజేశారు. రైతులు పండించిన పంటలను ప్రదర్శించుకోడానికి దాదాపు 120 స్టాళ్లు ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులు స్టాళ్లు పరిశీలించిన తర్వాత వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు, ప్రొఫెసర్లు, మేధావులు రైతులకు అవగాహన కల్పిస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ చేయడం జరిగిందని, సాంకేతిక కారణాల వల్ల ఎవరికైనా రుణమాఫీ జరగని వారికి, రైతు భరోసా పై ముఖ్యమంత్రి ఒక ప్రకటన చేసే అవకాశం ఉందన్నారు. ఈ రైతు సంబురాలకు రైతులు అత్యధిక సంఖ్యలో విచ్చేసి రైతు పండగను విజయవంతం చేయాలని రైతులకు పిలుపునిచ్చారు.

# బాల్య వివాహాలు చేసుకుంటే భవిష్యత్తు అందాకారం

### - జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డి.ఇందిర




**పాలమూరు మేజర్ న్యూస్:** బాల్యవివాహాలు చేసుకుంటే భవిష్యత్తు అందాకారమవుతుందని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డి.ఇందిర అన్నారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశాల మేరకు బుధవారం మహబూబ్ నగర్ పట్టణ సమీపంలోనే ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల డిగ్రీ కళాశాలలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఆడపిల్లలు చిన్నతనంలో వివాహాలు చేసుకోవడం వల్ల జరిగే ఇబ్బందులు, ఆరోగ్య సమస్యలు వంటి అంశాలను వివరించారు. బాల్యవివాహాలు చేయకుండా ప్రతి ఒక్కరూ నియంత్రించాల్సిన అవసరం ఉందన్నారు. వయస్సు 18 సంవత్సరాలు దాటకముందే పెళ్లిళు చేసుకుంటే భవిష్యత్తులో జరిగే ఆరోగ్య సమస్యలతో పాటు పుట్టబోయే పిల్లలు అనారోగ్యంగా పుడతారని, ఆరోగ్యకరమైన లోపాలతో ఇబ్బందులు పడే అవకాశం ఉంటుందన్నారు. తల్లిదండ్రులు ఎవరైనా పిల్లలపై పెళ్లిళ్లు చేసుకోమని వత్తిడి చేస్తే బాల్య వివాహాలు చేసుకోమని చెప్పాలని, తద్వారా జరిగే భవిష్యత్తు ఇబ్బందులను వివరించాలని సూచించారు. బాల్య వివాహాల నియంత్రణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఎక్కడైనా బాల్యవివాహాలు చేసేందుకు ఒత్తిడి తీసుకొస్తే జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. ఈ సదస్సులో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, పారా లీగల్ వాలంటీర్ పి యాదయ్య, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఈవీయంలు అత్యంత సురక్షితమైనవిగా సుప్రీంకోర్టు తీర్పు

### - జిల్లా ఎన్నికల అధికారి సిక్త పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** భారతదేశంలో ఎన్నికల నిర్వహణకు విని యోగించే ఈవీయంలు అత్యంత సురక్షితమైనవిగా అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పును ఇచ్చిన ట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ నేడు ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈవియంలను ట్యాంపరింగ్ చేయొచ్చని పేర్కొంటూ మళ్ళీ బ్యాలెట్ పేపర్లకు అమల్లోకి తేవాలని కోరుతూ కొందరు వ్యక్తులు ఇటీవల సుప్రీం కోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారని,పిల్ ను పరిశీలించిన సుప్రీంకోర్టు ధర్మాసనంకేసును కొట్టి వేస్తున్నట్లు తీర్పులు వెలువరించారని జిల్లా ఎన్నిక ల అధికారి తెలిపారు. సుప్రీం కోర్టు న్యాయమూర్తులు విక్ర మ్ నాథ్, పి.బి. వరాలే ఈ అంశంపై విచారణ జరిపిన అనంతరం పిటిషన్ ను కొట్టి వేస్తూ సంచలన తీర్పును వెలువరించారన్నారు. నాయకులు ఎన్నికల్లోగెలిచినప్పుడు ఈవీఎంలు కరెక్ట్ అని చెప్పడం, ఓటమి పాలైన ప్పుడు మాత్రం ఈవీఎంలపై అనుమానాలు వ్యక్తపరచడం సరికాదని న్యాయస్థానం పేర్కొన్నట్లు తెలియజేశారు. ఈ తీర్పు ఈవీఎంల విశ్వాస నీయతకు మద్దతుగా, ఎన్ని కల ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుందనడానికి రుజువుగా నిలుస్తుందని కలెక్టర్ తెలిపారు. ఓటర్లు అందరూ ఎన్నికల ప్రక్రియ, భారత ఎన్నికల సంఘంపై నమ్మకం కలిగి ప్రజాస్వామ్య బద్ధంగా నిర్వహించే ఎన్నిక లలో చురుకుగా పాల్గొనాలని ఆమె కోరారు.

# అయిజ వాల్మీకి గుడి దగ్గర ఉన్న వంతెనను పునర్నిర్మించండి



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా అయిన పట్టణ పరిధిలో ఉన్న వాల్మీకి గుడి పక్కనే ఉన్న వంతెన ఎటు కాకుండా ఉందని ప్రజలకు ఇబ్బందికరంగా ఉందని అట్టి వంతనను తొలగించి కొత్త వంతెనను నిర్మిస్తే బాగుంటుంది అని వంతెనను ఇదివరకే పరిశీలించి వంతెన యొక్క సమస్యలను గుర్తించడం జరిగింది అని భారతీయ జనతాపార్టీ అయిజ పట్టణ ప్రధాన కార్యదర్శి కంపాటి భగత్ అన్నారు. మున్సిపాలిటీలో ఉన్న అసిస్టెంట్ ఇంజనీర్ రాజశేఖర్ ని కలిసి వివరించి వినతిపత్రం అందజేయడం జరిగింది అని అన్నారు. అయిజ మున్సిపాలిటీలో వాల్మీకి గుడి దగ్గరలో ఉన్నటువంటి వంతెనను మూసి వేయాలి లేదా కొత్తగా వంతులను నిర్మించాలి. పెద్దవాగు వంతెన నుంచి వాల్మీకి గుడి దగ్గరికి వచ్చే రహదారిని పెంచేందుకు మరియు ట్రాఫిక్ సమస్యను తగ్గించడానికి వాల్మీకి గుడి దగ్గర ఉన్నటువంటి వంతెనను మూసి వేయాలి లేదా కొత్త వంతులను నిర్మించాలి. ప్రధాన రహదారిని వెడల్పు చేయాలి. వాల్మీకి గుడిని అనుకోనీ ఉన్న డ్రైనేజీ పైన పదాచారులు నడుచుటకు వీలుగా ఏర్పాటు చేయాలనీ మున్సిపాలిటీ ఏఈ మరియు అధికారులను కోరడమైనది. ఈ కార్యక్రమానికి జిల్లా ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు లక్ష్మీనాచారి, బి.నాగరాజు, భీమన్న, చిన్న ఆంజనేయులు, మల్లేష్, పి.రాములు తదితరులు పాల్గొన్నారు.

### జీతభత్యాలు రాక ఆర్థికంగా నలిగిపోతున్న 1962 సిబ్బంది

## 1962 సిబ్బందిని పట్టించుకోని ప్రభుత్వం

**నారాయణపేట జిల్లా ప్రతి నిధి మేజర్ న్యూస్ :** 1962 మొబైల్ వెటర్నరీ అంబులెన్స్ "మూగజీవుల బాధను అర్థం చేసుకొని చికిత్స చేసే సేవకులు, మూగజీవాలకు ఏ చిన్న ఆపద వచ్చిన ఒక్క ఫోన్ కాల్ తో క్షేత్రస్థాయికి వచ్చి చికిత్స అందించే నిపుణులు అలాంటి సిబ్బందికి సమయానికి జీతాలు రాక ఆర్థిక భారంతో కొట్టుమిట్టాడుతున్నారు. 2017 వ సంవత్సరం నుండి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ప్రవేశపెట్టిన 1962 పశు సంచార వాహన సేవలను రాష్ట్రంలోని ప్రతి నియోజక వర్గంలో ఏర్పాటు చేసిన100 వాహనాలు క్షేత్రస్థాయిలో మూగజీవాలకు సేవలు అందిస్తూ పాడి రైతు ప్రజల నుండి ప్రశంసలు అందుకున్నారు. ఈ ప్రశంసలు సేవల వరకే పరిమితమయ్యాయే తప్పా వారి కష్టాలను తీర్చలేకపోయాయి. వివరాల్లోకి వెళితే తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా 100 వాహనాల్లో పనిచేస్తున్న పశు వైద్యాధికారి, పారావెట్ పైలెట్, హెల్పర్ లకు ఈఎంఆర్ అనే సంస్థ నడిపిస్తున్నా సకాలంలో ప్రభుత్వం నుండి నిధులు మంజూరు అయితే తప్ప ఇబ్బందికి జీతాలు అందడం కష్టమే అని వాపోయారు.

### మహబూబ్నగర్ స్పోర్ట్స్ కరాటే అధ్యక్షనిగా జహంగీర్ పాషా ఖాద్రీ



**పాలమూరు మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ స్పోర్ట్స్ కరాటే డూ అసోసియేషన్ చైర్మన్ గా జహంగీర్ పాషా ఖాద్రీ రెఫ్రీ చైర్మన్ కమిషన్ గా రవికుమార్ లను ఎన్నుకున్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో కరాటే నూతన కార్యవర్గ సమావేశ నిర్వహించారు. సమావేశంలో రాష్ట్ర బాధ్యులు వెంకటయ్య పరిశీలనలో జిల్లా అధ్యక్షులుగా కృష్ణయ్య , ప్రధాన కార్యదర్శి శంకర్ నాయక్, ట్రెజరర్గా ఎండి తాజుద్దీన్, ఉపాధ్యక్షులుగా కే రవి కుమార్, ఆర్గనైసింగ్ సికిరేరాటరీలు గా నరేందర్, నిఖిల్, అశ్వక్, బాలు, సత్యనారాయణ, లక్ష్మణ్ కుమార్ ,రఫీ ఉల్లాలను ఎన్నుకున్నారు.

### షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైన విద్యార్థులు



**మక్తల్ మేజర్ న్యూస్:** అక్టోబర్ 18న కరీంనగర్ లో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్స్ షూటింగ్ బాల్ పోటీలలో మక్తల్ పట్టణ విద్యార్థి మమ్మద్ ఫర్హన లిటిల్ ఏంజెల్స్, దివ్య రామ్ రెడ్డి గూడెం గురుకుల విద్యార్థులు పాల్గొని క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి జాతీయస్థాయి సబ్ జూనియర్స్ పోటీలకు ఎంపికైనట్లు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు విశ్రాంత పీఈటి బి. గోపాలం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయస్థాయి సబ్ జూనియర్స్ షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు ఈనెల 28 నుండి 30 వరకు బీహార్ రాష్ట్ర బుద్ధ గయలో జరుగు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారని విశ్రాంత పీఈటి బి.గోపాలం తెలిపారు. జాతీయస్థాయి సబ్ జూనియర్స్ షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైన దివ్యను, మహమ్మద్ ఫర్హాన్ను అందుకు కృషిచేసిన పాఠశాలల పీఈటీలు బి. దామోదర్, అనితలను తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు, సిహెచ్ .ఐలయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం అభినందించారు.

### శక్తి పీఠంలో కన్నుల పండుగల సాగిన కార్తీక దీపోత్సవం



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని శక్తి పీఠం వారి ఆధ్వర్యంలో కార్తీక బహుళ ద్వాదశి బుధవారం రోజు శారదాంబ కళ్యాణ మండపమును ప్రారంభోత్సవం కార్యక్రమం నిర్వహించారు. పూజ శ్రీ స్వామి శాంతానంద్ పురోహిత్ వారి ఆధ్వర్యంలో ఉదయం విశేషంగా హెూమ కార్యక్రమాలు, సాయంకాలం వేద మంత్రోత్సరణల మధ్య శ్రీనివాస కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది, కార్తీక దీపోత్సవం కార్యక్రమంలో మహిళలు సకుటుంబ సపరివారంగా తరలివచ్చి దీపోత్సవం లో పాల్గొన్నారు.

# రైతుల పండుగకు రైతన్నలు పెద్దఎత్తున తరలిరావాలి

- పాలమూరులో 28 నుంచి మూడురోజులపాటు అవగాహన కార్యక్రమాలు
- రైతన్నలకు 19వేల కోట్లకుపైగా రుణమాఫీ కింద చెల్లించాం
- బోనస్ కింద ఎకరానికి 12వేల నుంచి 18వేల వరకు చెల్లించాం
- విద్యార్థుల సమస్యను సమష్టిగా పరిష్కరించేందుకు సిద్ధం
- మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి



**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తికావస్తున్న సందర్భంలో. .వరంగల్‌లో ప్రజాపాలన ఉత్సవం తర్వాత... పాలమూరులో రైతుల పండుగ కార్యక్రమాలకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారని స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ లో భాగంగా మాట్లాడుతూ... పాలమూరు వేదికగా రైతన్నల కోసం రైతు పండగ కార్యక్రమాన్ని ఈనెల 28 నుంచి 30 వ తేదీ వరకు మూడురోజులపాటు నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతులు వారి జీవన విధానం, టెక్నాలజీను ఉపయోగించి మరింతగా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు చేసిన కార్యక్రమానికి జిల్లా ఇన్ చార్జిగా తనను నియమించారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతాంగానికి పిలుపునిస్తున్నామని, 28, 29, 30వ తేదీ మధ్యాహ్నం వరకు దాదాపు 60 స్టాల్స్ ఏర్పాటు చేసి, వ్యవసాయంలో నిష్ణాతులైన వారిని పిలిపించి, రైతులకు డిజిటల్ స్క్రీన్లు ఏర్పాటు చేసి వ్యవసాయంలో ఆధునాతన పద్ధతులపై అవగాహన కల్పించే దిశగా చర్యలు చేపడుతున్నామని అన్నారు. అత్యాధుకని పనిముట్లు, ఇతర సాంకేతికత ఉపయోగించి, వ్యవసాయంతో దిగుబడి ఎక్కువ సాధించే దిశగా కార్యక్రమం ఉంటుందన్నారు. రైతులందరికీ వసతి, భోజన సదుపాయంతోపాటు రవాణా సౌకర్యం పూర్తిగా ఉచితంగా కల్పిస్తున్నామని.. పూర్తిగా రైతన్నల కోసం వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చడమే ధ్యేయంగా చేపడుతున్నామని, జిల్లావ్యాప్తంగా రైతన్నలు పెద్దఎత్తున కార్యక్రమానికి తరలిరావాలని పిలుపునిచ్చారు. గతంలో ఎప్పుడూ చెల్లించని విదంగా సుమారు 19వేల కోట్లకు పైగా నిధులు రుణమాఫీ కింద రైతులకు చెల్లించామని, ఇంకా దాదాపు 9500 కోట్లు చెల్లిస్తామని అన్నారు. మక్తల్ నియోజకవర్గంలోని ఏడు మండలాలు, మూడు మున్సిపాలిటీల పరిధిలో ఇప్పటివరకు రుణమాఫీ కింద రైతులకు 325 కోట్ల రూపాయలు చెల్లించామని... ఇంకా కొంతమంది రైతులకు చెల్లించాల్సి ఉందని... బ్యాంకర్లతోపాటు 2 లక్షలపైన ఉన్న వారికి సీఎం ఆధ్వర్యంలో బ్యాంకు అధికారులకు సూచనలు అందించి, వారికి సైతం రుణమాఫీ అందేవిధంగా చర్యలు చేపడతామన్నారు. గతంలో రుణమాఫీ కింద ఎంత చెల్లించారు, ఇప్పుడు మా ప్రభుత్వం ఏడాదిలో ఎంత చెల్లించామో, గతంలో పంటల దిగుబడి ఎలా ఉcది, ఇప్పుడు ఎలా ఉంది, గతంలో కొనుగోలు కేంద్రాలు ఎప్పుడు ప్రారంభించారు, మా హయాంలో ఎప్పుడు ప్రారంభమయ్యాయి, గతంలో ఎంత రేటుకు కొన్నారు, ఇప్పుడు మేమెంత రేటుకు కొంటున్నాం... రైతులకు ఎంతమందికి వరి బోనస్ ఇచ్చామో పూర్తి వివరాలు ఉన్నాయని అన్నారు. రైతులకు లేనిపోని మాటలు చెప్పి వారిని మభ్యపెట్టే చర్యలు సరికావని . ప్రతి గ్రామంలో పంచాయితీ కార్యాలయం వద్ద రైతులకు ఎంతమందికి రుణమాఫీ వచ్చిందో వివరాలు పూర్తిగా అందుబాటులో ఉంచామని, రుణమాఫీ ఎంతవరకు చేశామో అందరికీ తెలియాల్సిన అవసరం ఉందన్నారు. రైతులు పెద్దస్థాయిలో మూడురోజులపాటు జరగనున్న అవగాహన సదస్సుకు తరలిరావాలని కోరారు. అంకెలు, తేదీలు అన్నీ ఉన్నాయని, గతంలో 9 సంవత్సరాలు, ప్రస్తుతం ఏడాదిలో రైతులకు ఎంత చేశామో చర్చించేందుకు సిద్ధమని అన్నారు. అఖిలపక్ష నాయకులు ఎవరైనా సూచనలు చేస్తే వాటినీ తప్పకుండా సీఎం రేవంత్, వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కేవలం ఒక్క ఎకరం మీద రైతులకు బోనస్ కిందనే కేవలం 12వేల నుంచి 18 వేలక వరకు చెల్లించామన్నారు. రాష్ట్రంలోనే ఎక్కడా ప్రారంభం కాని సమయంలో క్రిష్ణ మండంలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని తెలిపారు. రైతులుంటేనే దేశం, రాష్ట్రం, మక్తల్ నియోజకవర్గం అభివృద్ధి చెందుతాయని, రైతన్నల కోసం ప్రభుత్వం వందశాతం కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు. రైతు పండుగ కార్యక్రమానికి పెద్దఎత్తున రైతన్నలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.మాగనూరు ఘటనపై రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేద్దాం మాగనూరు ప్రభుత్వ పాఠశాలలో జరిగిన సంఘటనపై గతంలోనే స్పందించి ఏజెన్సీలతోపాటు సంబంధిత వారిపై చర్యలు తీసుకున్నామని ఎమ్మెల్యే తెలిపారు. తిరిగి మంగళవారం సైతం సంఘటన జరగడంపై స్పందిస్తూ....మక్తల్ నియోజకవర్గంలో సమస్యల పరిష్కారానికి పార్టీలకతీతంగా నాయకులు కలిసిరావాలని, అంతేగానీ సమస్యను భూతద్దంలో చూపెడుతూ, లేనిపోని ఇబ్బందులు సృష్టించి రాజకీయంకా లాభపడాలని చూస్తే నియోజకవర్గం నష్టపోతుందన్నారు. గతంలో వైద్యులు సైతం మక్తల్ ప్రాంతానికి రావడానికి ఎవరూ ఇష్టపడలేదని అన్నారు. సమస్యలపై మాట్లాడుతూ పోయి రాద్ధాంతం చేయడం తనకు ఇష్టం లేదని, దానివల్ల అటు విద్యార్థులకు, ఇటు ప్రజలకు ఎవరికీ లాభం లేదన్నారు. మక్తల్ ప్రాంతంపై ప్రేమ ఉన్న ప్రతిఒక్కరినీ వేడుకుంటున్నానని, అన్ని విభాగాల్లో సమస్యల పరిష్కారానికి తాను చిత్తశుద్ధితో ఉన్నానని, అధికారులు, నాయకులు ఎవరు ఎలాంటి సలహాలు, సూచనలు ఇచ్చినా వాటిని స్వీకరించి, సమస్య పరిష్కారానికి అందరం కలిసికట్టుగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. మంగళవారం మాగనూరులో ఏమ్మార్వో సమక్షంలో అధికారులు, పాత్రికేయులు సైతం భోజనం చేశారని అన్నారు. దాదాపు 400మందిపైగా విద్యార్థులు తిన్నారని, కేవలం 20 మందికి మాత్రమే ఎందుకు ఇలా జరిగిందో పూర్తిస్తాయిలో ఎస్పీ ఆద్వర్యంలో విచారణ జరిపించాలని ఆదేశాలిచ్చామని అన్నారు. అసెంబ్లీలో సైతం ఇదే సమస్యపై ప్రస్తావించడానికి సిద్ధమని,రాజకీయాలు కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే చేద్దామని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ధైర్యంగా ఉండాలని, ఎవరూ అధైర్యపడవద్దని, రాష్ట్ర ప్రభుత్వం, తామందరం అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మారెడ్డి, కట్టా సురేశ్ గుప్తా,మండలాధ్యక్షుడు గణేశ్ కుమార్, టౌన్ ప్రెసిడెంట్ బోయ రవికుమార్, చంద్రకాంత్ గుప్తా, వల్లంపల్లి లక్ష్మణ్, కావలి తాయప్ప, ఆడెం శ్రీనివాస్, కట్టా వెంకటేశ్, నాగరాజు, కావలి రాజేందర్, చందాపురం వెంకట్రాములు, ఓబ్లేశ్, నూరుద్దీన్, ఫయాజ్, అబ్దుల్ రెహమాన్, హన్మంతు, వాకిటి శ్యామ్, శంషుద్దీన్, శాలం బిన్ ఉమర్, అస్మద్దీన్, నగేశ్, కల్లూరి గోవర్దన్, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

### - జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం ఉదయం వనపర్తి పట్టణంలోని గిరిజన సంక్షేమ శాఖ బాలుర కళాశాల వసతి గృహాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులకు వండి పెట్టే కూరగాయలు ఇతర ఆహార పదార్థాల నాణ్యతను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు వండిపెట్టిన ఆహార పదార్థాలను మెస్ కమిటీ సభ్యులు భోజనం చేసిన తర్వాతనే విద్యార్థులకు వడ్డించాలని నాణ్యత విషయంలో రాజి పడద్దన్నారు. బియ్యం కానీ కూరగాయలు గాని బాగో లేకుంటే తిరిగి పంపించాలని సూచించారు. పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన వేడి వేడి భోజనం పెట్టాలని విద్యార్థులు ప్లేట్లు చేతులు శుభ్రంగా సబ్బుతో కడుక్కునే విధంగా సిబ్బంది వసతి గృహ సంక్షేమ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. స్టాక్ రిజిస్టర్ నిర్వాణ కచ్చితంగా పాటించాలని లేనిచో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు ఉంటాయని అన్నారు. విద్యార్థులకు భోజనం వాడేటప్పుడు ఫిల్టర్ నీళ్లు వాడాలని తాగడానికి కూడా ఫిల్టర్లు నీళ్లనే ఉపయోగించాలని వసతి గృహ సంక్షేమ అధికారిని ఆదేశించారు విద్యార్థులకు వడ్డించే ఆహార పదార్థాల నాణ్యత విషయంలో తేడా వస్తే బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి ఎం. నరసింహ వసతి గృహ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అరెస్టుకు నిరసనగా రాస్తారోకో



**అమరచింత, మేజర్ న్యూస్:** మక్తల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి అరెస్టుకు నిరసనగా బుధవారం అమరచింత మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. నారాయణపేట జిల్లా మాగనూరు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ తో అస్వస్థత కు గురైన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి విద్యార్థులను పరామర్శించడానికి బయలుదేరుతున్న నేపథ్యంలో పోలీసులు అకారణంగా అరెస్టు చేశారని ఆత్మకూరు మార్కెట్ యార్డ్ మాజీ అధ్యక్షుడు ఎస్ ఏ. రాజు, అమరచింత పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షుడు నర్సింలు గౌడ్ లు ఆందోళన చెందారు. బుధవారం ఉదయం 10:30 గంటల నుంచి 11: 30 గంటల వరకు ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిఆర్ఎస్ శ్రేణులు నినాదాలు చేశారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని నాయకులు నినాదాలు చేస్తూ ఆందోళన చేశారు. పోలీసులు అక్కడికి చేరుకొని ఆందోళనకారులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కంబాలాపురం గ్రామం అంబేద్కర్ కాలనీకి చెందిన జయరాం అనారోగ్యంతో మంగళవారం రాత్రి మరణించడం జరిగింది. ఈ విషయం మండల నాయకులు వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మేఘా రెడ్డి దృష్టికి తీసుకుపోగా ఆర్థిక సహాయం చేయవలసిందిగా కాంగ్రెస్ నాయకులను ఆదేశించడం జరిగింది. మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కంబాలపురం గ్రామ కాంగ్రెస్ కన్వీనర్ మల్లేష్ యాదవ్ మరియు శాంతయ్య చేతుల మీదుగా 5000/- రూపాయల ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి కంబాలాపురం గ్రామ కాంగ్రెస్ కన్వీనర్ మల్లేష్ యాదవ్, ఎస్టీ సెల్ నాయకులు బలరాం నాయక్, బొయ్య కృష్ణయ్య, క్రషర్ భాస్కర్, నగేష్, మేకల అశోక్, ఎస్సీ వెంకటయ్య, మనోజ్,జానీ, కృష్ణయ్య, రాజ్ కుమార్, మొగులాలి,రంగస్వామితదితరులు పాల్గొని మృతదేహానికి నివాళులర్పించడం జరిగింది.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలో పీర్లగుట్ట 7వ వార్డులో మరణించిన ముచ్చర్ల సవరమ్మ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన వనపర్తి ఎమ్మెల్యే తూడిమేఘా రెడ్డి వనపర్తి పట్టణంలో పీర్లగుట్ట 7 వ వార్డుకు చెందిన ముచ్చర్ల సవరమ్మ ఈరోజు మరణించడం జరిగింది స్థానిక కౌన్సిలర్ నక్క రాములు వనపర్తి %మీాూ% తూడి మేఘా రెడ్డి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది పాల్గొన్న నాయకులు టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, ఇర్ఫాన్, సమీర్, వార్డు పెద్దలు నారాయణదాసు, శ్రీను,ఆర్టీసీ రాములు, చీర్ల రాజు గౌడు, నాయి బ్రాహ్మణ ఆంజనేయులు అందరూ కలిసి మరణించిన ముచ్చర్ల సవరమ్మ గ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది.

## న్యాయవాద వృత్తి గౌర వ ప్రదమైనది
## - న్యాయవాదుల సంఘం అధ్యక్షులు సురేష్ కుమార్ శెట్టి



**ఆలంపూర్ మేజర్ న్యూస్ :** ఆలంపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేష్ కుమార్ న్యాయవాద వృత్తిలోకి యువత సేవాభావంతో రావాలని అలంపూర్ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు సురేష్ కుమార్ అన్నారు. బుధవారం అలంపూర్ కోర్టులో ని న్యాయవాదుల కార్యాలయంలో న్యాయవాద వృత్తిలోకి వచ్చిన పుల్లూరు గ్రామానికి చెందిన రాకేశు ను తోటి న్యాయవాదులకు పరిచయం చేశారు ఈ కార్యక్రమంలో సురేష్ కుమార్ మాట్లాడుతూ న్యాయవాద వృత్తి ఎంతో పవిత్రంగా నిర్వహించినప్పుడు ఆ వృత్తి కి గౌరవం దక్కుతుందని అన్నారు. కొత్తగా వచ్చిన న్యాయవాది రాకేశుకి సీనియర్ న్యాయవాదులు కోర్టులో ఏవిధంగా మసలుకోవాలో, న్యాయస్థానంలో ఏవిధంగా కక్షి దారుల తరపున వాదనలు వినిపించాలో సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నారాయణ్ రెడ్డి, తిమ్మారెడ్డి, శ్రీమతి రాజేశ్వరీ, శ్రీనివాసులు, నాగరాజు యాదవ్ , మహానంది, వెంకటరాముడు, ఆంజనేయులు, గజేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మక్కా ఉమ్రా వెళ్తున్న వ్యక్తిని సన్మానించిన మాజీ ఎమ్మెల్యే



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా స్థానికానికి చెందిన ఇమ్రాన్ ఖాన్ అనే వ్యక్తి మక్కా ఉమ్రా వెళ్తున్న సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో బుధవారం రోజు బి.ఆర్.ఎస పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎస్.రాజేందర్ రెడ్డి పూల దండ శాలువాతో సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో సుదర్శన్ రెడ్డి , మహిమూద్ స్థానిక బి.ఆర్.ఎస్.పార్టీ మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అడ్వకేట్ సలీమ్ ని పరామర్శ!! జిల్లా కేంద్రంలో బుధవారం రోజు స్థానిక అడ్వకేట్ సలీమ్ ని నారాయణ పేట మాజీ శాసన సభ్యులు యస్.రాజేందర్ రెడ్డి ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఇటీవల ఆయన అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుకొని ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట బి.ఆర్.ఎస్. సీనియర్ నాయకులు, మైనార్టీ నాయకులు ఉన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్




**మక్తల్ మేజర్ న్యూస్ :** మాగనూరు జెడ్పి హై స్కూల్ విద్యార్థుల ఫుడ్ పాయిజన్ వరుస సంఘటనల నేపథ్యంలో మక్తల్ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు,వారి తల్లిదండ్రులకు మద్దతుగా బిఆర్ఎస్ నాయకులు ఆందోళన నిర్వహిస్తారన్న అనుమానంతో ఉదయం తెల్లవారుజామునుండే మాజీ ఎమ్మెల్యే తో పాటు స్థానిక బిఆర్ఎస్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నర్సింహా గౌడ్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు జె.చిన్న హన్మంతు, రాజుల ఆశిరెడ్డి లతో పాటు మాగనూర్ మండల సింగిల్ విండో చైర్మన్ వెంకట్ రెడ్డి, మాగనూరు మండల పార్టీ అధ్యక్షులు ఎల్లారెడ్డి, పూలరాము, వాకిటి రాజు, డీజిల్ సాబెన్న, సుల్తాన్, మమ్మద్ హాలి, గజపతి, బిఆర్ఎస్ ముఖ్య నాయకులను పోలీసులు అరెస్టు చేసి నారాయణ పేట జిల్లా రూరల్ పోలీస్ స్టేషన్లకు తరలించారు.

## విద్యార్థులు బాల్య వివాహాలపై అవగాహన కలిగి ఉండాలి




**మక్తల్ మేజర్ న్యూస్ :** బాల్య వివాహ ముక్తు భారత్ అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ. బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో పట్టణం లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కేరళ స్కూల్ లో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బాలల హక్కులు బాలల చట్టలు, బాల్య వివాహ నిషేధ చట్టం 2006, బాలకార్మిక చట్టం, విద్యా హక్కు చట్టం, మొబైల్ ఫోన్ వల్ల కలిగే నష్టాలు, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 తదితర వాటిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం సభ్యులు విజయ్ కుమార్ కౌన్సిలర్, లీగల్ ఆఫీసర్ కవిత, అవుట్ రీచ్ వర్కర్ సుజాత, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ నర్సింలు, కేరళ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ రమేష్ రావు, కరస్పాండెంట్ మీరా మేడం, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## మాలల సింహగర్జనకు కదలిరండి



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** డిసెంబర్ 1న సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్లో జరిగే మాలల సింహాగర్జన సభకు జడ్చర్ల నియోజకవర్గంలోని అన్ని గ్రామాల మాలలు కదలిరావాలని ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం జడ్చర్లలోని అంబేద్కర్ కళభవన్ లో మాలల సింహాగర్జన సభ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు నాయకులు మాట్లాడుతూ మాలలంతా ఏకమై మరో ఉద్యమానికి నాంది పలకాలన్నారు. రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ ఉంటే చూస్తూ ఊరుకోవద్దన్నారు. హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమించాలన్నారు .బాబాసాహెబ్ అంబేద్కర్ వారసులుగా రాజ్యాంగ హక్కులు కాపాడుతూనే మాలల ఆత్మ గౌరవాన్ని కాపాడుకునే ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల సంఘ%శీ% అధ్యక్షులు దుమర్ల నిరంజన్, తెలంగాణ రాష్ట్ర ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కో చైర్మన్ మంత్రి నర్సింహా, తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ కో కన్వీనర్ కొప్పుల మధు, రాష్ట్ర కో కన్వీనర్ ఎత్తప కేశవులు, మహబూబ్నగర్ జిల్లా కన్వీనర్ కంచిమి గోపాల్,కావలి రమేష్, జిల్లా కోఆర్డినేటర్ కానుగడ్డ యాదయ్య,సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు కోడిగ%శీ%టీ నందం ఉపాధ్యక్షులు మ%శీ%గనూరు రాము, జడ్చర్ల నియోజకవర్గంలోని వివిధ మండలాలు , గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా టిఆర్ఎస్ పార్టీ
## మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి



**మరికల్ మేజర్ న్యూస్:** నారాయణపేట జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలోని మరికల్ మండలం తీలర్ గ్రామానికి చెందిన భారాస కార్యకర్త ఆవుల బాల్ రాజ్ ఇటీవల కాలంలో ప్రమాదశాత్తుగా మరణించాడు.బిఆర్ఎస్ పార్టీలో సభ్యత్వం నమోదు చేయించుకోవడం ద్వారా వారి యొక్క కుటుంబానికి పార్టీ తరపున రూ.2.00 లక్షల భీమా చెక్కును వారి భార్య ఆవుల శారదకు మాజీ శాసనసభ్యులు బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేందర్ రెడ్డి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ఎమ్మెల్యే కు ధాన్య భిషేకం చేసిన రైతులు



**మదనాపురం మేజర్ న్యూస్:** దనాపురం మండలం తిర్మ లాయపల్లి గ్రామంలో రైతులకు గిట్టుబాటు ధర మరియు బోనస్ మొత్తం ఒకేసారి రావడం వలన రైతులు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి లకు ధాన్య అభిషేకం చేసి ఆనందం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మదనాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగా ప్రశాంత్, మాజీ చైర్మన్ జన్ను వెంకటనారాయణ, నాగన్న యాదవ్,మండల ప్రధాన కార్యదర్శి జగదీష్ నాయకులు వివిధ గ్రామ అధ్యక్షులు నాయకులు ముఖ్యంగా తిర్మ లాయపల్లె గ్రామ రైతులు నాయకులు కార్యకర్తలు పెద్దలు పాల్గొన్నారు.

## ఎస్సీ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులను కలిసిన ఎస్సీ ఫెడరేషన్ సభ్యులు



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల గ్రౌండ్ నందు రాష్ట్ర ఎస్సీ ఫెడరేషన్ అధ్యక్షులు పసుపుల రామకృష్ణని మరియు రాష్ట్ర బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు నాగనమోని చెన్నరాముడుని మరియు బహుజన మేధావి చుక్కా కేశవులుని మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీరంగాపూర్ మండల ఎస్సి ఫెడరేషన్ సభ్యులు. రాష్ట్ర ఎస్సీ ఫెడరేషన్ అధ్యక్షులు పసుపుల రామకృష్ణని మరియు రాష్ట్ర బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు నాగనమోని చెన్న రాముడుని శాలువలతో సన్మానం చేయడం జరిగింది. అదేవిధంగా ఎస్సీ ఫెడరేషన్ సభ్యులు రాష్ట్ర నాయకత్వమును బలపరిచే విధంగా మరియు జిల్లా నాయకత్వంను బలపరిచే విధంగా కొన్ని సలహాలు సూచనలు తీసుకోవడం. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఎస్సీ ఫెడరేషన్ కన్వీనర్ బి రమేష్, మండల శ్రీరంగాపూర్ మండల ఎస్సీ పెడరేషన్ కన్వీనర్ జె పర్వతాలు, మండల సెక్టార్ కన్వీనర్ జె ఆశన్న, పట్టణ ఎస్సీ ఫెడరేషన్ కన్వీనర్ కె రవి, మండల సెక్టార్ ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాసులు, మండల యూత్ కన్వీనర్ జె వంశీ, పట్టణ కోశాధికారి జె రాముడు, బిసి ఫెడరేషన్ నాయకులు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల అరెస్ట్ అప్రజాస్వామికం

### - బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి రాము



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** మాగనూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపించి దాదాపు 110 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురి అయిన సందర్భంగా బుధవారం పాఠశాల సందర్శనకు వెళ్లిన బిజెపి నాయకులను అరెస్ట్ చేయడం అప్రజాస్వామి కమని నారాయణపేట పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి అపిరెడ్డి పల్లి రాము ఒక ప్రకటనలో ఖండించారు. అరెస్టులను ప్రతి ఒక్క ప్రజాస్వామ్యవాది ఖండించాలని కోరారు. ఈ సంఘటనకు పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేననీ ఇది బాధ్యతా రాహత్యమని అన్నారు. రోజు రోజుకు రాష్ట్రంలో ఇలాంటి ఘటనలు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని అన్నారు. ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి విద్యార్థుల ప్రాణాలకు రక్షణ కల్పించడంతోపాటు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రి లేకపోవడం చూస్తుంటే విద్యా శాఖ పట్ల ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందనీ విమర్శించారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవు

### - పోలీసులపై నిందలు మోపడం సరైన చర్యకాదు



**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్ :** కొందరు ఇసుక వ్యాపారుల ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని మహమ్మదాబాద్ ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు. అక్రమ ఇసుక రవాణా పై మంగళవారం పత్రిక విలేకరులతో అయినా మాట్లాడారు. ఎవరికైనా ఇంటి ఇతర నిర్మాణాల కోస ఇసుక అవసరం అయితే తాసిల్దార్ మైనింగ్ శాఖల నుండి అనుమతులు తప్పకుండా తీసుకోవాలని లేదంటే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇలాంటి వల్లే కొందరు వ్యక్తులు తాము ట్రాక్టర్ల యజమానులతో మాట్లాడుకొని అక్రమ ఇసుకను నడిపించుకుంటామని అడిగిన తాము అనుమతుల ఇవ్వలేదని అలాంటి వ్యక్తులు తమపై నిందలు మోపి పోలీసులపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన తెలిపారు. అలాంటి దళరులకు ఇసుక వ్యాపారులకు అనుమతులు ఇచ్చేదే లేదని తెలిపారు. చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడితే వారిపై చర్యలు తప్పవని మోసపూరిత మాటలు మానుకోవాలని ఆయన తెలిపారు. నేరస్తులను వెంబడి పెట్టుకొని సహాయం చేయాలని కేసులు వేయకూడదని దళరులుగా వ్యవహరిస్తూ సహాయం చేయకుంటే స్థానిక పోలీసులపై దుమ్మెత్తి పోయడం ఎంతవరకు సమా%శీ%జసమాని ఆయన తెలిపారు. ఉమ్మడి మండల వ్యాప్తంగా ఇసుక ఇసుక అవసరమున్న వ్యక్తులు సంబంధిత రెవెన్యూ మైనింగ్ శాఖల నుండి అనుమతులు తీసుకొని ఇసుకను తీసుకపోవాలని సూచించారు. పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మహమ్మదాబాద్ ఎస్సై శేఖర్ రెడ్డి.

# రైతు పండుగ కు ఏర్పాట్లు పూర్తి : జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్ :** ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా ఈనెల 28 నుండి 30 వరకు మహబూబ్ నగర్ జిల్లా భూత్పూర్ మండలం అమీస్తాపూర్ శివారులో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న "రైతు పండుగ" కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. ఈ "రైతు పండుగ" కార్యక్రమంలో వ్యవసాయ, వ్యవసాయ ఆధారిత రంగాలకు సంబంధించి రైతులకు శిక్షణతో పాటు, అవగాహన కల్పించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. "రైతు పండుగ" సంబరాలలో భాగంగా ఈ నెల 30న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి "రైతు పండుగ"కు హాజరుకానున్న దృష్ట్యా ఏర్పాట్ల విషయమై ఆమె బుధవారం అమిస్తాపూర్ వద్ద ఏర్పాటు చేస్తున్న "రైతు పండుగ" ఏర్పాట్లను ఆమె పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రారంభమై సంవత్సరం పూర్తి కావస్తున్న దృష్ట్యా నిర్వహిస్తున్న వేడుకల్లో భాగంగా వివిధ జిల్లాలలో రకరకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఇందులో భాగంగా మహబూబ్ నగర్ జిల్లాలో 28 నుండి 30 వరకు "రైతు పండుగ"ను పెద్ద ఎత్తున మూడు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ "రైతు పండుగ"లో వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాలలో అన్ని రైతులకు సంబంధించిన అంశాలపై ప్రదర్శన, శిక్షణ ,అవగాహన నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రత్యేకించి వ్యవసాయ రంగంలో వస్తున్న ఆవిష్కరణలు, వ్యవసాయ యాంత్రికరణ, విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు అన్నింటిపై రైతులకు అవగాహన కల్పించేందుకు సదస్సు నిర్వహించడం జరుగుతున్నదని, ఈ రైతు శిక్షణ అవగాహన కార్యక్రమాలకు వ్యవసాయ విశ్వవిద్యాలయంతో పాటు, వివిధ కంపెనీలు ,రైతు సంస్థలు, రైతుల అవగాహన కోసం కృషి చేసే వ్యక్తులు, ప్రొఫెసర్లు, ఆదర్శ రైతులు పెద్ద ఎత్తున హాజరై రైతులకు అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా ఈ నెల 30న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి రైతు పండుగకు హాజరుకానున్నారని, ఇందుకోసం బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నామని ,ఈ బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొననున్నారని తెలిపారు. 28వ తేదీన ప్రారంభం కానున్న" రైతు పండుగ " ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనరసింహ, రాష్ట్ర ఎక్సైజ్, ప్రొహిబిషన్,సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావులు ప్రారంభిస్తారని, ఈ కార్యక్రమానికి రాష్ట్రస్థాయి అధికారులు సైతం హాజరుకానున్నారని తెలిపారు. రైతు పండుగలో భాగంగా వ్యవసాయ వ్యవసాయ అనుబంధ శాఖల ద్వారా సుమారు 155 స్టాల్స్ ను ఏర్పాటు చేయడం జరుగుతున్నదని, మొదటి రెండు రోజుల కార్యక్రమాలకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి పెద్ద ఎత్తున రైతులు పాల్గొననున్నారని, ఇందుకోసం వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు, భోజనం, తాగునీరు అంటివి ఏర్పాటు చేస్తున్నామని ఆమె వెల్లడించారు. ఈ రైతు పండుగ శిక్షణ,సదస్సు కార్యక్రమంలో భాగంగా నిరంతరం రైతులకు వీడియోలు, పిపిటి, సందేశాల ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందని ఆమె చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంలో ఇటీవల అనేక మార్పులు తీసుకొచ్చిందని, ముఖ్యంగా రైతు రుణమాఫీ, సన్నధాన్యం వేరుగా ప్రత్యేకంగా కొనుగోలు చేయడం, న్నదానానికి 500 రూపాయలు బోనస్ ఇవ్వడం జరుగుతున్నదని తెలిపారు. జిల్లా ఎస్పీ జానకి ,రెవెన్యూ ఆదనపు కలెక్టర్ మోహన్ రావు, స్థానిక ఆర్డిఓ నవీన్, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, తదితరులు జిల్లా కలెక్టర్‌తో ఉన్నారు. కాగా అంతకు ముందు జిల్లా కలెక్టర్ అమిస్తాపూర్,నూతన కలెక్టర్ కార్యాలయం వద్ద "రైతుపండుగ" కోసం ఏర్పాటు చేస్తున్న స్టాల్స్ ను, అదేవిధంగా భూత్పూర్ వద్ద పార్కింగ్, ఇతర సౌకర్యాలను పర్యవేక్షించారు.

## అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం : బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వి మహేశ్వర్ రెడ్డి



**నర్వ మేజర్ న్యూస్:** మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డిని, ఆసి రెడ్డి, మక్తల్ మాజీ మార్కెట్ చైర్మన్ నర్సింలు గౌడు, మండల ప్రెసిడెంట్ చిన్న హనుమంతుని అరెస్టుకు నిరసనగా నర్వ మండల కేంద్రంలో బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో అక్రమ అరెస్టు చేసిన నాయకులను విడుదల చేయాలని నర్వ మండల అంబేద్కర్ చౌరస్తా దగ్గర భారీ ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. నర్వ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వరుసగా రెండుసార్లు మాగనూరు ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో పురుగుల అన్నం వడ్డించినందుకు విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ వల్ల 40 మంది విద్యార్థులను మక్తల్ ప్రభుత్వ హాస్పిటల్ లో చేర్పించిన విషయం తెలుసుకున్న బి.ఆర్.ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి విద్యార్థులను పర్మర్శించి అక్కడున్న వైద్యులచే మెరుగైన వైద్యం అందించాలని మాట్లాడారు. హాస్పిటల్ కి వెళ్లి విద్యార్థులతో వైద్యుల తో మాట్లాడినందుకు పోలీసులు రాత్రి మూడు గంటలకు ఇంటి దగ్గరకు వెళ్లి ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డిని అరెస్టు చేయడం, అరెస్ట్ చేసి నారాయణపేట జిల్లాలో మద్దూరు పోలీస్ స్టేషన్ లో నిర్బంధించడం సరికాదని బిఆర్ఎస్ పార్టీ నర్వ మండల అధ్యక్షులు వి మహేశ్వర్ రెడ్డ హెచ్చరించారు. ప్రభుత్వానికి కొమ్ముకాస్తున్న ఈ పోలీసుల చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. మంగళవారం రోజు కలెక్టర్ పత్రిక సమావేశంలో, విద్యార్థులు బేకరీలో తెచ్చుకొని తిన్న వస్తువుల వల్లే ఫుడ్ పాయిజన్ అయినదని తెలిపిన విషయాలు చాలా విడురంగా ఉన్నాయని అన్నారు. ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత రాకుండా కలెక్టర్ గారిచే తప్పుడు ప్రకటనలు ఇస్తున్నారు అని తెలిపారు. సీఎం సొంత జిల్లా అయిన నారాయణపేట లో అధికారులు ఇంత అశ్రద్ధ వహించడం చాలా సిగ్గుచేటు అని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారుల తీరును తప్పుపడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం విద్య అందించాలని కోరారు. ఇట్టి ధర్నా కార్యక్రమానికి బి ఆర్ ఎస్ పార్టీ పెద్దలు, పిఎసిఎస్ చైర్మన్ ఎల్ శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, విజయ్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

## విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన : ఎస్సై కురుమయ్య



**నర్వ మెజర్ న్యూస్:** సైబర్ నేరాలపై విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని మత్తు పదార్థాల బారిన పడవద్దని ఎస్సై కురుమయ్య కోరారు. బుధవారం నర్వ మండల కేంద్రంలోని కల్వాల్ జెడ్పి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై కురుమయ్య విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రతతో విద్యను అభ్యసించాలని, అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని,అవసరమైన మేరకు మాత్రమే సోషల్ మీడియా ఉపయోగించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాల పై రిపోర్ట్ కొరకు సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 సంప్రదించాలన్నారు. సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే హెల్ప్ లైన్ నెంబర్ 1930కి , సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ లో నమోదు చేయండి. విద్యార్థిని,విద్యార్థులంతా నిషేధిత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు.

## మహిళా సాధికారతయే జాతి సాధికారత : జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** విద్యార్థినిలు ఉపాధ్యాయుల సూచనలూ పాటిస్తూ ఉన్నత లక్ష్యాల పై దృష్టి పెట్టాలని, ఏలాంటి ఆకర్షణలకు గురి కావద్దని, ఏలాంటి వేదింపులకు నిరాదరణకు గురైన బాధిత మహిళలు, బాలికలు మౌనం వీడి నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకొచ్చి వేధింపుల నుండి బయట పడాలని ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. వనపర్తి 27-అక్టోబర్ బుధవారం రోజు రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల మరియు కళాశాలలో ఏర్పాటు చేసిన చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ భారత్ కార్యక్రమానికి వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్.. ఖ్యఅతిథిగా పాల్గొని అన్ని శాఖల అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ భారత్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థినులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ యాదయ్య, జిల్లా మెడికల్ అధికారి,డా, శ్రీనివాసులు, జిల్లా పంచాయతీ అధికారి, సురేష్ కుమార్, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి, రాంబాబు, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ చైర్మన్, చెన్నామ్మ థామస్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, సరస్వతి, డి ఆర్ డి ఏ, ప్రభాకర్, సఖి సిఏ. కవిత, భరోస శిరీష, సౌజన్య, వనజ, విజయ్ కుమార్, విష్ణు, పాఠశాల విద్యార్థినిలు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ లు సంఘటిత మైతేనే సంక్షేమ సాధ్యం

- ప్రభుత్వం కులవృత్తుల ను ప్రోత్సహించి కాపాడాలి
- స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలు సత్తా చాటాలి- రాజ్యాధికారానికి పునాది వేయాలి - మెట్టుకాడి శ్రీనివాస్



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** బీసీ మహాసభ మహబూబ్నగర్ జిల్లా సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మెట్టుకాడి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సమావేశంలో వివిధ కుల సంఘాల నాయకులు పలువురు మాట్లాడుతూ, బీసీ లో ఉన్న 126 కులాలు కలిసికట్టుగా ముందుకు వస్తే బీసీలు తమ హక్కులను సాధించుకోవచ్చు అన్నారు.ఆయా పార్టీలు బీసీలను ఒక ఓటు బ్యాంకు గాని చూస్తున్నారని సుమారు తెలంగాణలో రెండు కోట్ల జనాభా ఉన్న బీసీలు ఒక బడుగు బలహీన వర్గాలు గానే మిగిలిపోతున్నారు. బీసీల ఓట్లు పలువురి రాజకీయ నాయకులకు సీట్లుగానే మారాయి తప్ప బీసీల చైతన్యానికి ఉపయోగపడిన దాఖలాలు లేవు. కుమ్మరి, కమ్మరి, యాదవ, గౌడ, పద్మశాలి, నాయి బ్రాహ్మణులు ,బెస్త ముదిరాజ్, ఆరెకటిక , మంగలి, రజక, మేదరి ఆయా కులాలు కుల వృత్తులకు దూరమవుతున్నారు. ఆయా పార్టీలలో ఉన్న బీసీలు బీసీలమని చెప్పుకొని బీసీలతో ఓట్లు వేయించుకొని ఆయా పార్టీలలో ఎమ్మెల్యేలుగా గెలిచి బీసీల గురించి బీసీల సంక్షేమం గురించి పట్టించుకొనే పాపాన పోలేదు. బీసీల అభివృద్ధి కోసం కృషి చేసే నాయకులనే ఎన్నుకోవాలని అన్నారు. సమావేశంలో బీసీ మహాసభ మహబూబ్నగర్ జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగింది. బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్, రంగారెడ్డి జిల్లా యువత విభాగం అధ్యక్షులు శ్రీధర్ వర్మ , సిద్దీరామప్ప సతీష్ బోయ బ్రహ్మయ్య అంబదాస్ కల్యాణి జోరీగ ఆంజనేయులు గణేష్ నాయి పెంటయ్య యాదవ్ సుబ్రహ్మణ్యం జనార్ధన్ బోయ ప్రకాశ చారు అనందలింగం మరియు రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి యాదయ్య, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కులవృత్తులను ప్రోత్సహించాలి

### - పీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మెట్టుగాడి శ్రీనివాస్



**పాలమూరు మేజర్ న్యూస్:** కులవృత్తులను ప్రోత్సహించి కాపాడాలని బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మెట్టికాడి శ్రీనివాస్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో బీసీ మహాసభ జిల్లా సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బీసీలు సంఘటితం కావాలని, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల సత్తా చాటాలని రాజ్యాధికారమే పునాదిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ బీసీ లోని 126 కులాలు హక్కుల కోసం ముందుకు రావాలని కోరారు. బీసీల ఓట్లతో రాజకీయ లబ్ధి పొంది బీసీలకు అన్యాయం చేసిన పార్టీలకు బుద్ధి చెప్పాలని ఆయా కుల సంఘాల నాయకులు అన్నారు. అనంతరం బీసీ మహాసభ మహబూబ్ నగర్ జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. సమావేశంలో రంగారెడ్డి జిల్లా యువత విభాగం అధ్యక్షులు శ్రీధర్ వర్మ , సిద్దీరామప్ప సతీష్,బోయ బ్రహ్మయ్య, అంబదాస్,కల్యాణి, జోరీగ ఆంజనేయులు,గణేష్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి యాదయ్య, రాజేష్ పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం భోజనం అందించాలి

### - జిల్లా అధ్యక్షులు ఆవంచ సాల్వాచారి



**తెలకపల్లి మేజ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న పౌష్టికాహారాన్ని నిర్వాహకులు మెనూ ప్రకారం అందించాలని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షులు ఆవంచ సాల్వాచారి అన్నారు బుధవారం మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడంతోపాటు పరిశుభ్రత పాటించే ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థి సర్వతోముఖాభివృద్దే లక్ష్యంగా కరికులం రూపకల్పన

- రెగ్యులర్ కోర్స్ లతో పాటు నైపుణ్య ఉపాధి ఆధారిత కోర్స్ లను ప్రవేశపెడతాం - పియు విసి
- యూనివర్సిటీ అభివృద్ధి లో పూర్వ విద్యార్థుల అసోసియేషన్ సహకారం తీసుకుంటాం
- వివిధ సంస్థ ల తో, కంపెనీల తో ఎం ఓ యూ కుదుర్చుకొని కోర్స్ పూర్తి కాగానే ఉపాధి కల్పిస్తాం




**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** బుధవారం పాలమూరు యూనివర్సిటీలో పీజీ మరియు బీఫార్మసీ మొదటి సంవత్సర విద్యార్థులకు పరిచయ కార్యక్రమం (ఇండక్షన్ ప్రోగ్రాం) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉపకులపతి ఆచార్య జి ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థి యొక్క సర్వతోముఖాభివృద్ధి కోసం కరికులం రూపకల్పన జరిగిందని, త్వరలో రెగ్యులర్ కోర్సులతో పాటు నైపుణ్యా మరియు ఉపాధి ఆధారిత ప్రత్యేక కోర్సులు ప్రవేశపెడతామని, వివిధ సంస్థలు మరియు కంపెనీలతో ఎంవోయూ కుదుర్చుకొని కోర్సు పూర్తికాగానే విద్యార్థికి ఉపాధి దొరికే విధంగా చర్యలు చేపడుతున్నామని అన్నారు. గ్లోబల్ స్పీకర్ రమేష్ వేముగంటి మాట్లాడుతూ, నిరంతరం అభ్యసనం చేయడం ద్వారా జ్ఞానం పెంపొంది, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, జ్ఞానం పెరగాలంటే ప్రశ్నించే ధోరణిని అలవర్చుకోవాలని, ఈ పోటీ ప్రపంచంలో నెగ్గుకు రావాలంటే ఒక భారతీయ భాషను మరియు ఒక విదేశీ భాషను అనర్గళంగా నేర్చుకోవాలని, ప్రపంచీకరణ నేపథ్యంలో యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటున్నాయని, కొద్దిపాటి నైపుణ్యాలు మెరుగుపరచుకుంటే పెద్ద పెద్ద కంపెనీలకు సీఈవోలు కావచ్చునని అన్నారు. ముఖ్య వక్త విజయ్ మోహన్ మాట్లాడుతూ, యూనివర్సిటీ అభివృద్ధికి పూర్వ విద్యార్థుల సహకారం అవసరమని, అల్యూమిని అసోసియేషన్ కీలకంగా ఉంటుందని అన్నారు. అంతకుముందు వక్తలు పలువురు మాట్లాడుతూ పాలమూరు యూనివర్సిటీలో ప్రశాంతమైన, అహ్లాదకరమైన వాతావరణము ఉందని, ఆధునికమైన గ్రంథాలయ సౌకర్యం, పోటీ పరీక్షలకు అవసరమగు బుక్కులు, విశాలమైన స్పోర్ట్స్ కాంప్లెక్స్,171 ఎకరాలలో క్యాంపస్ విస్తరించి ఉన్నదని, ఆదునుతానా ల్యాబ్ సౌకర్యం ఉన్నదని, పోటీ పరీక్షలకు తర్ఫీదు నిచ్చే శిక్షణా కేంద్రం ఉందని, జాబ్స్ ఇవ్వడానికి క్యాంపస్ ప్లేస్మెంట్ ఆఫీస్ సెల్ ఉందని, క్యాంపస్ ఉచిత వై -ఫై సౌకర్యం ఉందని వివరించారు. కార్యక్రమంలో డీన్ ప్రొఫెసర్ జయపాల్ రెడ్డి, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ రాజకుమార్, ఓఎస్డీ డాక్టర్ మధుసూదన్ రెడ్డి, ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎన్ చంద్ర కిరణ్, డాక్టర్ నూర్జహాన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ కృష్ణయ్య, వ్యాఖ్యాత డాక్టర్ భూమయ్య, వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ ప్రభాకర్ రెడ్డి, డాక్టర్ పుష్పలత, డాక్టర్ రాజశేఖర్ అధ్యాపకులు డాక్టర్ మధు, డాక్టర్ సురేష్, సురేష్ డాక్టర్ బి సిద్దారమ గౌడ్, పీడీ డా శ్రీనివాస్,పిఆర్ఓ డాక్టర్ రవికుమార్, బోధనేతర సిబ్బంది నాయకులు రామ్మోహన్ జీ, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## కేజీబీవీ, యు.ఆర్.ఎస్ , సర్వశిక్షా ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలి...

### - కేజీబీవీ ఉద్యోగ ఉపాధ్యాయుల నిరసన



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు(పట్టణ రెసిడెన్షియల్ పాఠశాలలు (యు.ఆర్.ఎస్) ,సర్వ శిక్ష ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టి.యస్.యు. టి.యఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త దశలవారి పోరాటంలో భాగంగా ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం నాడు కేజీబీవీ మిడ్జిల్ పాఠశాలలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టి.యస్.యు.టి.యఫ్ జిల్లా అధ్యక్షులు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ కవిత ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ కేజీబీవీ ఉద్యోగ, ఉపాధ్యాయులతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెట్టిచాకిరి చేయిస్తున్నాయని, కనీస వేతనాలను అమలు చేయడం లేదని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఉద్యోగులకు కనీస వేతనాన్ని మంజూరు చేయాలనే ఏకైక డిమాండ్తో టి.యస్.యు. టి.యఫ్ ఆధ్వర్యంలో దశాలవారి పోరాటం కొనసాగుతుందని, నేడు,రేపు పాఠశాల స్థాయి నిరసనలు చేపడుతున్నామని, నిరసనలు అనంతరం ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు, జిల్లా స్థాయిలో రిలే నిరాహార దీక్షలు, బడ్జెట్ సమావేశాల సందర్భంగా చలో అసెంబ్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం మినిమం టైమ్ స్కేల్ మంజూరు చేయకపోతే సమ్మె కైనా సిద్ధమేనని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో కేజీబీవీ ఉపాధ్యాయులు, ఉద్యోగులు, జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ .నర్సిములు , మిడ్జిల్ మండల అధ్యక్షులు సి . వెంకటయ్య , ప్రధాన కార్యదర్శి కె . రమేష్ , మరియు యస్.యఫ్.ఐ జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టులకు నిరసనగా ధర్నా





**మక్తల్ మేజర్ న్యూస్ :** మాగనూర్ జెడ్పి ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం వికటించి అస్వస్థతకు గురైన విద్యార్థులకు మద్దతుగా నిరసనగా బుధవారం ధర్నా కార్యక్రమం నిర్వహిస్తారన్న ముందస్తు సమాచారంతో పోలీసులు మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డిని నాయకులు ఆశిరెడ్డి, మక్తల్ మాజీ మార్కెట్ చైర్మన్ నరసింహ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ చిన్న హనుమంతుని అరెస్టు చేశారు. అక్రమ అరెస్టుకు నిరసనగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని అంతరాష్ట్ర 167వ జాతీయ రహదారి అంబేద్కర్ చౌరస్తాలో అక్రమ అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని భారీ ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఆ సమయంలోఎక్కడికక్కడే ట్రాఫిక్ నిలిచిపోయిన సందర్భంగా వెంబడే టిఆర్ఎస్ నాయకులను విడుదల చేశారు.ఈ ధర్నా కార్యక్రమానికి పెద్ద ఎత్తున టిఆర్ఎస్ నాయకులు గాల్ రెడ్డి, రామలింగం, బండారి ఆనంద్, ఈశ్వర్ యాదవ్, జుట్ల సాగర్, శివారెడ్డి, యన్.బి నాయుడు, మారుతి గౌడ్, సత్యనారాయణ గౌడ్, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

## సుప్రీంకోర్టు తీర్పు వేతనాన్ని అమలు చేయాలి

### - యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు రమేష్



**ఆలంపూర్ మేజర్న్యూస్:** కేజీబీవీ, యుఆర్ఎస్ మరియు సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ సాధన కోసం జరిగే దశల వారి పోరాటాన్ని జయప్రదం చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు డి రమేష్ , పిలుపు ఇచ్చారు. బుధవారం రోజు అలంపూర్ లో స్థానిక కేజీబీవీ పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులను, ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనాన్ని మంజూరు చేయాలనే ఏకైక డిమాండ్ తో టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో దశల వారి పోరాటం కొనసాగుతుందని, అన్నారు .పాఠశాల స్థాయి నిరసనలు, ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు, జిల్లా రిలే నిరాహార దీక్షలు, బడ్జెట్ సమావేశాల సందర్భంగా చలో అసెంబ్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని జిల్లా ఉపాధ్యక్షులు డి .రమేష్ తెలిపారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్, జిల్లా కార్యదర్శి వి .మద్దిలేటి, అలంపూర్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సి రాముడు, జీ బయన్నగారు, కే .జి .బి .వి .ఎస్. ఓ .మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో విద్యార్థినిలతో వంట పనులు



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో చదువుకునే విద్యార్థినిలచే వంట పనులు చేయిస్తున్నారు.నిన్న బుధవారం మెనూలో భాగంగా పూరి ఉంటుంది. 9వ,తరగతి చదువుతున్న 'జల్సా'అనే విద్యార్థిని పూరి చేస్తూ ప్రమాదవశక్తు ఎడమ చేతిపైన కాలుతున్న నూనె పడడంతో చేతుకు బొబ్బలు రావడం జరిగింది.జల్సాకు స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స అందించి ఇంటికి పంపించారు. కేజీబీవీ పాఠశాల ఇంచార్జ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న తెలుగు సిఆర్టి ప్రశాంతి వివరణ కోరగా, పాఠశాలలో ఇద్దరే వంటవారు ఉన్నందున వారికి సహాయంగా 'జల్సా' వెళ్లిందని, అనుకోకుండా చేతి పైన నూనె పడిందని చెప్పారు.

## రైతుల నుండి సేకరించిన వరి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించాలి - అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించిన వరి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. బుధవారం ఏదుల మండల పరిధిలోని చెన్నారం లో ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ సందర్శించారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు నాణ్యమైన ధాన్యం అందించాల్సి ఉంటుందని అందువల్ల నిబంధనల ప్రకారం వరి ధాన్యం తేమ, తాలు, చెత్త లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ విషయంలో వ్యవసాయ విస్తీర్ణాధికారు లు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సేకరించిన ధాన్యాన్ని నిర్దేశించిన మిల్లులకు ఎప్పటికప్పుడు తరలించాలని అదేవిధంగా ఆన్లైన్ లో నమోదు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు

## ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన టిబి సెల్ అధికారులు

**గోపాలపేట మేజర్ న్యూస్ :** రాష్ట్ర టీబీ సెల్ అధికారులు డబ్ల్యు హెచ్ ఓ టిబి యూనిట్ బృందం బుధవారం నాడు గోపాల్పేట ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు ఏఎన్ఎం ఆశా కార్యకర్తలతో టీబీ ప్రోగ్రాం పై పలు సూచనలు చేశారు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ బెంగుళూరు తొ టీబీ ప్రోగ్రామ్ ల కోసం ఏ ఎల్ టూల్ యూజర్ ఫ్రెండ్ యాప్ (కృతిమ మేధస్సు) అభివృద్ధి చేయడానికి ఉద్దేశించిన అధ్యయనాన్ని వారికి వివరించారు ఏఎన్ఎం ఆశాలు వారి జాబ్ చార్ట్ ప్రోగ్రామ్ యొక్క ఇతర సంబంధిత వివరాలను అడిగి అవగాహన కల్పించారు టిబి సెల్ అధికారులు డాక్టర్ మహేష్ డాక్టర్ శ్రీఘన డాక్టర్ బ్లేస్సి జిల్లా వైద్యాధికారి శ్రీనివాసులు గోపాల్పేట పిహెచ్సి డాక్టర్ కృష్ణకుమారి డాక్టర్ కెవిన్ మార్క్ సిహెచ్ సిద్ధా గౌడ్

## మధ్యాహ్న భోజనం విషయంలో నాణ్యత పాటించాలి : తహసీల్దార్ జమీల్



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలం కేంద్రంలోని స్థానిక కస్తూర్బా గాంధీ విద్యాలయం బాలికల గురుకుల పాఠశాల జూనియర్ కళాశాలలో బుధవారం మధ్యాహ్న మరికల్ తహసీల్దార్ జమీల్ ఆకస్మిక తనిఖీ నిర్వహించినారు.ఈ సందర్బంగా తహసీల్దార్ జమీల్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం విద్యార్థులకు మెనూ ప్రకారం శుభ్రంగా తయారుచేసి విద్యార్థులకు వడ్డించాలని సూచించారు.వంటగది మరియు కూరగాయలు రైస్ గోదామును పరిశీలించారు. అదేవిధంగా విద్యార్థులతో కూర్చుని భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ గోపాల్ రావు ఆర్ఐ సుధాకర్ రెడ్డి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అపరిశుభ్రంగా అయిజ కొత్త బస్టాండ్.. పట్టించుకోని అధికారులు

- పేరుకుపోయిన ముళ్ళకంచలు చెత్తాచెదారం
- చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న ఆర్టీసీ యాజమాన్యం, మున్సిపల్ అధికారులు





**ఐజ మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీలో గల కొత్త బస్టాండ్ ప్రాంగణం మొత్తం ముళ్లకంచెలతో చెత్తాచెదారంతో పేరుకుపోయింది, ఈ సమస్యపై పలుమార్లు గతంలో ఆర్టీసీ యాజమాన్యానికి, అయిజ మున్సిపాలిటీ అధికారులకు సోషల్ మీడియా ద్వారా విన్నవించిన చూసి చూడనట్టు వదిలేశారు, బస్టాండ్ ఆవరణలో ప్రైవేట్ వాహనాలు బైకులు తోపుడు బండ్లు ఎక్కడపడితే అక్కడ నిలిపేస్తున్నారు, దీంతో బస్సులు లోపలికి రావాలన్నా బయటికి వెళ్లాలన్నా బస్సు డ్రైవర్లకు వచ్చిన తిప్పలు అంతా ఇంతా కాదు, దీనికి తోడుగా బస్టాండ్ ఆవరణలో మూత్ర విసర్జనకు సరైన మౌలిక వసతులు లేక ముళ్ళకంచలు పెరగడంతో ప్రయాణికులు కావచ్చు, చుట్టుపక్కల పరిసరాలలో షాపు దారులు కావచ్చు, అక్కడే మూత్ర విసర్జన చేస్తున్నారు దీంతో ప్రయాణకులకు తీవ్ర ఇబ్బందిగా మారింది పేరుకే అయిజ మున్సిపాలిటీ సరైన వసతులు మాత్రం ఎక్కడా లేదని ప్రజలు వాపోతున్నారు. కాబట్టి ఇప్పటికైనా మా ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని,దీనికి సంబంధించిన ఉన్నత అధికారులు దీనిపై స్పందించి సమస్యలను వీలైనంత తొందరగా పరిష్కరించి ప్రయాణికుల ఇబ్బందులను తీర్చాలని ప్రయాణికులు ప్రజలు కోరుతున్నారు.అలాగే బస్టాండ్ ఆవరణలో వీలైనంత త్వరలో ఫుట్ బోర్డు , కాంక్రీట్ వేసి బస్టాండ్ మొత్తం హైమస్ట్ లైట్లు ఏర్పాటు చేసి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూడాలని ప్రజలు విన్నవించుకుంటున్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న మల్టీ జోన్ ఐజి సత్యనారాయణ





**మహబూబ్‌నగర్, క్రైమ్ మెజర్ న్యూస్:** ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ఈ నెల 30న రైతు దినోత్సవం సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లాకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు మల్టీ జోన్-%××% ఐజి సత్యనారాయణ అమిస్తాపూర్ గ్రామంలోని సభా ప్రాంగణాన్ని సందర్శించి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా, ఐజి సభా ప్రాంగణంలో భద్రతా ఏర్పాట్లు, వేదిక నిర్వహణ, విఐపీ ప్రాంతాల సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా, సభ ప్రాంగణంలో సీసీ కెమెరాల ఏర్పాటు, ఆయా ప్రాంతాల్లో పోలీసు బందోబస్తు ఏర్పాటు పరిశీలించారు. విఐపీల కోసం ప్రత్యేక ప్రవేశ ద్వారాలు, నిషేధిత ప్రాంతాలను గుర్తించి సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సభకు వచ్చే ప్రజల రాకపోకల సౌకర్యం కోసం ప్రత్యేక ట్రాఫిక్ మార్గదర్శకాలు రూపొందించమని తెలిపారు. ప్రధాన రహదారులు, వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక ప్రాంతాలను గుర్తించి అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పర్యటన సందర్భంగా వివిధ శాఖల సమన్వయంతో విధులు నిర్వహించాలని, అధికారులతో సమావేశం నిర్వహించి సూచనలు ఇచ్చారు. ప్రత్యేక భద్రతా బృందాలు మరియు డ్యూటీ చార్టులను స్పష్టంగా కేటాయించాలని పేర్కొన్నారు. హఠాత్పరిస్థితులలో స్పందన కోసం స్పెషల్ టీములను నియమించాలని, అత్యవసర సేవల కోసం అంబులెన్స్, ఫైర్ సర్వీసులను సిద్ధం చేయాలని సూచించారు. ప్రజల సౌకర్యం, భద్రత మా ప్రధాన కర్తవ్యం, అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులకు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి. జానకి, డీఎస్పీ వెంకటేశ్వర్లు, భూత్పూర్ సీఐ రామకృష్ణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శివ కుమార్ మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన డిఆర్‌డిఓ



**వంగూరు మేజర్ న్యూస్ :** మండలములోని సర్వారెడ్డిపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఓబులేష్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు అమ్ముకొని మద్దతు ధర పొందాలని ప్రైవేట్ వ్యాపారస్తులను ఆశ్రయించి మోసపోవద్దని అన్నారు. సోనాధాన్యానానికి 500 రూపాయల బోనస్ కూడా వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పండితు రావు ఏపీఎం చంద్రయ్య ఏపీఓ శివ శంకర్ గౌడ్ సి సి శంకర్ రైతులు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, గుండుమాల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757